www.suryaa.news
# ప్రభాత సూర్య
తెలుగు జాతీయ దిన పత్రిక
వెల రూ.5/ - పేజీలు : 8 బుధవారం 4 జూన్ 2025 సంపుటి: 01, సంచిక : 31
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## లోన్స్ రికవరీ కోసం
## ఈ ఐదు బ్యాంకులు సరికొత్త ప్రణాళిక..

ప్రస్తుతం మూడు నుండి నాలుగు ప్రభుత్వ బ్యాంకులు మాత్రమే మొండి బకాయిల రికవరీని అవుట్‌సోర్సింగ్ చేస్తున్నాయి. అటువంటి పరిస్థితిలో ఈ ఏజెన్సీ ఏర్పడిన తర్వాత బ్యాంకులు ఈ చిన్న రుణాలకు బదులుగా పెద్ద ఎగవేతదారుల మొండి బకాయిలపై దృష్టి పెడతాయి. ప్రజలకు ఇచ్చే రుణాలలో బ్యాంకులు చిక్కుకోవడం చాలా సాధారణం. కానీ రుణం చిక్కుకున్నప్పుడు దానిని తిరిగి పొందడం చాలా కష్టం అవుతుంది. కానీ ఐదు ప్రభుత్వ రంగ బ్యాంకులు కలిసి వచ్చి నిలిచిపోయిన రుణాలను తిరిగి పొందడానికి ఒక వ్యూహాన్ని రూపొందించాయి.

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news




## జీ7 నుంచి భారత్‌కు రాని ఆహ్వానం

- ఆరేళ్లలో తొలిసారి!
- భారత్‌-పాక్‌ల మధ్య మధ్యవర్తిత్వం చేయడానికి అమెరికాను అనుమతించిన తర్వాత ఇది మరో దౌత్యపరమైన భంగపాటే
- సదస్సులో ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లపైనా చర్చించే అవకాశం
- ప్రస్తుతం ఇరుదేశాల మధ్య నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని మోదీ అక్కడికి వెళ్లకపోవచ్చునే వాదన

3

## పెండింగ్ బిల్లుల చెల్లింపునకు
# గ్రీన్ చానల్?

- రేపు క్యాబినెట్ భేటీలో నిర్ణయం!
- ఒక డీఏకు సుముఖం.. రెండో డీఏపై చర్చ
- ఆర్థికేతర అంశాల్లో దాదాపు అన్నిటిపైనా సానుకూలమే
- ఏటా సాధారణ బదిలీలకు సుముఖత.. రైతు భరోసా, రైతుబీమా, బోనస్‌లపై చర్చ
- యువ వికాసంపైనా చర్చించనున్న మంత్రి మండలి
- ఉద్యోగులు, యువత, రైతుల ఆశలన్నీ ఈ భేటీపైనే



హైదరాబాద్

ఉద్యోగుల డిమాండ్లకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇస్తుందా? పంటలకు పెట్టుబడి సాయం కోసం రైతుభరోసా నిధులు విడుదల చేస్తుందా? యువత స్వయం ఉపాధి కోసం యువ వికాసం దరఖాస్తులను ఖరారు చేస్తుందా? రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న చర్చ ఇది. ఈసారి జరగనున్న క్యాబినెట్ భేటీలో ఈ వర్గాల ఆర్థిక ప్రయోజనాలపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుందని చెబుతుండడమే ఇందుకు కారణం. గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో క్యాబినెట్ భేటీ - మిగతా2లో



## సుశిక్షిత మూగ గూఢచారులు

- సైన్యానికి జంతుసాయం
- మందుపాతరలు కనిపెడుతూ...
- శత్రువులపై దాడిచేస్తూ...
- ఉక్రెయిన్, ఇజ్రాయెల్‌కు ఎలుకలు
- అమెరికా, రష్యాలకు డాల్ఫిన్‌లు
- భారత సరిహద్దు దళానికి తేనెటీగలు

3




## గ్లోబల్ డిజిటల్ లీడర్‌గా భారత్

- కేంద్ర కమ్యూనికేషన్స్, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్
- డిజిటల్ ప్రగతికి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దూరదృష్టి, నాయకత్వమే కారణం
- డిజిటల్ సమావేశం ఒక జాతీయ లక్ష్యమే కాదు.. అది ప్రపంచ అవసరం

3

# ప్రధాన పార్టీల్లో అంతర్గత రగడ

- కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల్లో రచ్చ
- అసమ్మతి స్వరాలు, అసంతృప్తి జ్వాలలతో సతమతం
- ఎమ్మెల్సీ కవిత రె'బెల్స్'తో బీఆర్ఎస్‌లో దుమారం
- కమలంలోనూ కలహాలు..నేతల్లో కొరవడిన ఐక్యత..
- తలనొప్పిగా మారిన రాజాసింగ్ తీరు
- జాగృతి బలోపేతమంటూ పార్టీకి సమాంతరంగా కార్యకలాపాలు
- కాంగ్రెస్‌లో తేలని కేబినెట్ విస్తరణ..ఆశావహుల నిరసన గళం
- పార్టీ పదవుల లొల్లి.. గాంధీభవన్‌లో మహిళా నేతల ధర్నా




హైదరాబాద్

రాష్ట్రంలోని మూడు ప్రధాన పార్టీలు. ఒకటి అధికార కాంగ్రెస్, రెండోది ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్, మూడవది జాతీయ పార్టీ బీజేపీ. ఏ చిన్న అవకాశం దొరికినా ప్రత్యర్థి పార్టీలపై ఆరోపణలు, విమర్శలతో విరుచుకుపడుతుంటాయి. ప్రజల దృష్టిని తమ వైపునకు తిప్పుకునేందుకు ప్రయత్నిస్తుంటాయి. కానీ ప్రస్తుతం.. ఈ మూడు ప్రధాన రాజకీయ పక్షాలూ వేటికవే తమతమ పార్టీల్లో అసమ్మతి స్వరాలు, అసంతృప్తి జ్వాలలు, అంతర్గత కుమ్ములాటలు, విభేదాలతో సతమతమవుతున్నాయి. ఏ పార్టీకి ఆ పార్టీలో - మిగతా2లో



## పంద్రాగస్టు నాటికి అన్ని భూసమస్యల పరిష్కారం

- దేశానికి ఆదర్శంగా భూభారతి చట్టం
- రెవెన్యూ సదస్సులో మంత్రుల వ్యాఖ్యలు

2



## ట్రంప్ ఫోన్ కాల్‌తో కాల్పుల విరమణ

- కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు
- ట్రంప్ ఆదేశాలను తూచా తప్పకుండా మోదీ పాటించారు
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు ప్రధాని నరేంద్ర మోదీ లొంగిపోయారు

3

## గోదావరి-బనకచర్ల అనుసంధానం ఒప్పుకోం

- ప్రాజెక్టు అడ్డుకునేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తాం
- త్వరలోనే కార్యాచరణ.. ఇప్పటికే కేంద్రానికి ఫిర్యాదు
- గోదావరిలో నీళ్లు లేవనే ఏపీ.. ఇప్పుడు
- ఏ నీటిని తరలిస్తుంది?: మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి



హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నుంచి చేపట్టదలిచిన 'గోదావరి-బనకచర్ల' అనుసంధానాన్ని అడ్డుకుంటామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను త్వరలోనే ప్రకటిస్తామని చెప్పారు. 'గోదావరి-బనకచర్ల' ప్రాజెక్టుపై రాష్ట్ర అభ్యంతరాలను కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కలిసి ఇప్పటికే వివరించామని తెలిపారు. అలాగే, సదరు ప్రాజెక్టుకు సాయం చేయరాదని కోరుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర జలశక్తి శాఖకు లేఖలు రాశామని తెలిపారు. ఈ మేరకు సచివాలయంలో మంగళవారం ఆయన మీడియాతో చిట్‌చాట్ చేశారు. బనకచర్ల ప్రాజెక్టు అమలు దిశగా ఏపీ వేగంగా అడుగులు వేస్తుండటంపై రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌ను ప్రశ్నించగా... త్వరలోనే కార్యాచరణ ప్రణాళికను ప్రకటిస్తామని వెల్లడించారు. సముద్రంలో కలిసే నీళ్లను తరలిస్తామని ఏపీ ఏ విధంగా అంటుందని ప్రశ్నించారు. తెలంగాణలో గోదావరి నదిపై చేపట్టే ఏ ప్రాజెక్టు డీపీఆర్‌ను అనుమతుల కోసం సమర్పించినా.. నీటి లభ్యత లేదని వాదించే ఏపీ.. ఇప్పుడు - మిగతా2లో

## మిస్ వరల్డ్ పోటీల ఖర్చు రూ.31 కోట్లు మాత్రమే



- రూ.21 కోట్లు స్పాన్సర్ల ద్వారా వచ్చాయి
- భారాస నేతలు చెప్పేవి అబద్ధాలు: మంత్రి జూపల్లి

హైదరాబాద్

మిస్ వరల్డ్ పోటీలకు రూ.31 కోట్లు ఖర్చు మాత్రమే అయ్యిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. ఈ పోటీలకు రూ.200 కోట్లు ఖర్చు చేశారంటూ కేటీఆర్, హరీశ్‌రావు తదితర భారాస నేతలతో పాటు కొందరు భాజపా నాయకులు - మిగతా2లో

## తెలుగు విద్యార్థులకు న్యాయ సహాయం

- బీఆర్ఎస్ తరపున అండగాఉంటామన్న కేటీఆర్...
- అమెరికా చట్టాలపై అవగాహనతో మసలుకోవాలని సూచన
- యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్- డాలస్ విద్యార్థులతో భేటీ...
- డాలస్‌లో ఐటీ కంపెనీల ప్రతినిధులతోనూ సమావేశం

హైదరాబాద్

అమెరికాలో వివిధ కారణాలతో ఇబ్బందులు పడుతున్న భారతీయ విద్యార్థులకు అండగా నిలుస్తామని భారత్ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు భరోసా ఇచ్చారు. ఎన్నో ఆశలతో ఉన్నత విద్య కోసం అమెరికాకు వచ్చిన విద్యార్థులు స్థానిక - మిగతా2లో



# పెండింగ్ బిల్లుల చెల్లింపునకు గ్రీన్ చానల్?

-మొదటిపేజీ తరువాయి

జరగనుంది. దీంతో రాష్ట్రంలోని ఉద్యోగులు, యువత, రైతాంగం.. తమ ఆశలన్నీ మంత్రివర్గ సమావేశంపైనే పెట్టుకున్నారు. తాము లేవనెత్తిన డిమాండ్లలో ఆర్థిక, ఆర్థికేతర అంశాలపై క్యాబినెట్‌లో ప్రధానంగా చర్చ జరిగే అవకాశం ఉందని ఉద్యోగులు భావిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వానికి, ఉద్యోగ సంఘాలకు మధ్య భేదాభిప్రాయాలు రావడం, సర్కారు వెంటనే అధికారుల కమిటీని ఏర్పాటు చేయడం తెలిసిందే. ఈ కమిటీ ఉద్యోగ సంఘాలతో సమావేశమై వారి డిమాండ్లను, ప్రతిపాదనలను విని మే 31న తన నివేదికను మంత్రివర్గ ఉపసంఘానికి అందజేసింది. ఆ నివేదికపై క్యాబినెట్‌లో కీలక చర్చ జరగనుంది. కాగా, ఉద్యోగులు కోరుతున్న ఐదు డీఏలలో ఒక డీఏపై ప్రభుత్వం సానుకూలంగా ఉండగా.. రెండో డీఏ ఇచ్చే విషయంపై చర్చ జరగనుంది. దీంతోపాటు పెండింగ్ బిల్లుల చెల్లింపుపై ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నట్లు రూ.11 వేల కోట్లను గ్రీన్ చానల్ ద్వారా ఒక్కో విడతలో ఎంత చెల్లించాలనే దానిపైనా స్పష్టత వస్తుందని భావిస్తున్నారు. నెలకు రూ.1000 కోట్ల చొప్పున చెల్లిస్తారా? లేక విడతల వారీగా ప్రాధాన్య క్రమంలో చెల్లింపులు ఉంటాయా? అనే అంశాలపై క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇక ఉద్యోగుల సాధారణ బదిలీలు ఏటా చేయడానికి ప్రభుత్వం సుముఖంగానే ఉంది.

**ఆర్థికేతర డిమాండ్లపై నిర్ణయం!**

ఉద్యోగుల ఆర్థికేతర డిమాండ్లలో 44 డిమాండ్లను అధికారుల కమిటీ నివేదికలో ప్రధానంగా ప్రస్తావించగా.. అందులో దాదాపు అన్ని డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. పదవీ విరమణ వయసు పెంపు వంటి అంశాలపైనా క్యాబినెట్‌లో చర్చ జరిగే అవకాశం ఉంది. అయితే ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచితే నిరుద్యోగుల్లో ఆందోళన రేకెత్తుతుందని, మరోవైపు పదోన్నతులు అందక నష్టపోయే ఉద్యోగుల్లోనూ అసంతృప్తి పెరుగుతుందనే వాదన కూడా తెరపైకి వచ్చింది. దీనిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది చర్చనీయాంశంగా మారింది. మరోవైపు ఆర్థిక శాఖలో స్పెషల్ సెక్రటరీ క్యాడర్ పోస్టును కొత్తగా మంజూరు చేసే విషయంపైనా క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. ఇక ఉద్యోగుల కొత్త ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస) రూపకల్పనపై ప్రభుత్వం వైద్యశాఖ నుంచే లెక్కలు, ఖర్చులు, వివరాలు సేకరించింది. ఇంకా ఉద్యోగ సంఘాలతో చర్చలు జరపలేదు.

వారి ప్రతిపాదనలేంటో తెలుసుకోలేదు. గతంలో ఉద్యోగ సంఘాలు తమ కాంట్రిబ్యూషన్ కింద 1 శాతం ఇస్తామని సర్కారుకు లేఖలు రాశాయి. ఈ నేపథ్యంలో దీనిపై క్యాబినెట్‌లో చర్చించి ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉంది.

**వ్యవ'సాయం' పైనా చర్చ..**

క్యాబినెట్ భేటీలో వ్యవసాయానికి సంబంధించి ప్రధానంగా ఖరీఫ్ సీజన్‌లో అందించే రైతు భరోసాకు అవసరమైన నిధులపై స్పష్టత ఇచ్చే అవకాశం ఉంది. వానాకాలం సీజన్‌లో 1.50 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో ఆ మొత్తానికి కలిపి దాదాపు రూ.8400 కోట్ల వరకు నిధులు అవసరమని ప్రాథమికంగా అధికారులు తేల్చారు. మరోవైపు ప్రస్తుత యాసంగి సీజన్‌లో ఇప్పటివరకు నాలుగు నుంచి ఐదు ఎకరాల వరకు కలిపి రూ.5 వేల కోట్లు మాత్రమే అందించారు. మరో రూ.2800 కోట్ల వరకు పెండింగ్ ఉంది. ఈ రెండు అంశాలపై కీలకంగా చర్చ జరిగే అవకాశం ఉంది. కాగా, రైతు బీమా కోసం రూ.1440 కోట్లకు పైగా అవసరమని అధికారులు అంచనా వేస్తున్నారు. గత ఏడాది రైతు బీమా కోసం ఎల్ఐసీకి రూ.1443 కోట్లు చెల్లించారు. అయితే ఈసారి బీమా పరిధిలోకి వచ్చే రైతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనాలు వేస్తున్న క్రమంలో బీమా కోసం నిధుల కేటాయింపు పెరిగే అవకాశం ఉంది. ఈ బీమా నిధులను ఆగస్టు 14 నాటికి ఎల్ఐసీకి చెల్లించాల్సి ఉంటుంది. ఫసల్ బీమా అంశంపైనా క్యాబినెట్‌లో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. రాష్ట్రంలో రైతులు పండించే పంటలకు బీమా లేదు. దాంతో రైతులు చెల్లించే బీమా వాటాను కూడా తామే చెల్లిస్తూ కొత్త బీమా పథకాన్ని అమలు చేస్తామని గతంలో ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకోసం రూ.3 వేల కోట్ల వరకు నిధులు అవసరమని అంచనా కూడా వేశారు. దీనిపైనా నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలిసింది. వడ్లకు ఇచ్చే బోనస్ విషయంలోనూ చర్చించనున్నారు. ఈ ఏడాది యాసంగిలో కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి దాదాపు రూ.1000 కోట్ల వరకు బోనస్ చెల్లించాల్సి ఉన్నట్లు పౌరసరఫరాల శాఖ అధికారుల నివేదికల్లో పేర్కొన్నారు.

**యువ వికాసం ఎలా..!**

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తులను స్వీకరించగా దాదాపు 16.23 లక్షలు వచ్చాయి. వీటన్నింటిని నాలుగు కేటగిరీలుగా విభజించి వాటి ప్రకారం ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించారు. కానీ, పథకం కింద ఎక్కువ ధరఖాస్తులు రావడం, అర్హులను గుర్తించే ప్రక్రియలో జాప్యం జరగడంతో ముందుగా నిర్దేశించుకున్న జూన్ 2న పథకాన్ని ప్రారంభించలేకపోయారు. ఈ పథకానికి నిధుల సర్దుబాటు, ప్రారంభంపైనా క్యాబినెట్ భేటీ చర్చ జరగనుంది. దీంతోపాటు కాళేశ్వరంపై ఎన్‌డీఎస్ఏ ఇచ్చిన నివేదికపైనా చర్చ జరగనున్నట్లు తెలిసింది. ఇప్పటికే మంత్రులకు సీఎం ఇచ్చిన విందులో, ఆదివారం జరిగిన మంత్రుల సమావేశంలోనూ ఈ అంశంపై చర్చ జరిగినట్లు సమాచారం. మరోవైపు మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు ఈటల రాజేందర్, హరీశ్‌రావును విచారణకు హాజరు కావాలని కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇచ్చింది. ఎన్‌డీఎస్ఏ ఇచ్చిన నివేదిక, విజిలెన్స్ కమిషన్ నివేదికపై, నిర్మాణ సంస్థపై తీవ్ర ఆరోపణలు చేసిన నేపథ్యంలో ఈ అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది.

**ఇందిరమ్మ ఇళ్లు.. హ్యామ్ రోడ్లు**

రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఇప్పటికే ప్రయోగాత్మకంగా 44 వేల ఇళ్లకు పైగా మంజూరు చేసింది. రెండో విడత కింద 2.10 లక్షల మంది లబ్ధిదారులను గుర్తించారు. ఇందుకు అవసరమైన నిధుల చెల్లింపు, నిధుల సమీకరణపై చర్చ జరగనుంది. మరోవు రాష్ట్రంలోని పంచాయతీరాజ్, రోడ్లు, భవనాల శాఖ పరిధిలో కలిపి దాదాపు 30 వేల కిలోమీటర్ల రహదారులను హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ (హ్యామ్) విధానంలో అభివృద్ధి చేయాలని గతంలోనే నిర్ణయించారు. ఈ మేరకు ఈ రెండు శాఖలు మొదటి దశలో ఎన్ని వేల కిలోమీటర్లను అభివృద్ధి చేయాలనే దానిపై ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇందుకు అవసరమైన నిధుల సమీకరణపైనా చర్చ జరగనుంది. ఈ అంశంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంగళవారం అధికారులతో సమీక్షించారు. హ్యామ్ విధానంలో ఫేజ్-1లో 5,190 కిలోమీటర్ల రహదారులకు సంబంధించిన సమగ్ర అంచనాలు, వాటి అమలు విధానాలను అధికారులు మంత్రికి వివరించారు.

**డిప్యూటీ సీఎం నుంచి ఉద్యోగ సంఘాలకు పిలుపు**

ఉద్యోగ సంఘాలతో చర్చించేందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నుంచి జేఏసీ ప్రతినిధులకు మంగళవారం సమాచారం వెళ్లినట్లు తెలిసింది. ఉద్యోగుల సమస్యలపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం బుధవారం సమావేశం అవుతున్నందున ఆ సమావేశానికి 40 మంది ఉద్యోగ సంఘాల ప్రతినిధుల జాబితాను పంపాలని కోరినట్లు సమాచారం. మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. క్యాబినెట్ సమావేశానికి ఒక రోజు ముందు ఉద్యోగులతో భట్టి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం ఉద్యోగుల్లో చర్చనీయాంశం అయింది.

# తెలుగు విద్యార్థులకు న్యాయ సహాయం

-మొదటిపేజీ తరువాయి

చట్టాలపై అవగాహన లేకుండా ఏవైనా తప్పులు చేస్తే వారికి బీఆర్ఎస్ అమెరికా విభాగం తరపున న్యాయ సహాయం చేస్తామని చెప్పారు. అమెరికాకు వర్ధిన విద్యార్థులు ఏదైనా కారణంతో స్వదేశానికి తిరిగి వస్తే ఆ విద్యార్థితో పాటు వారి కుటుంబం కూడా ఎంతో ఆవేదనకు గురవుతుందని, ఈ నేపథ్యంలో భారతీయ విద్యార్థుల్లో మనోధైర్యం నింపేందుకు బీఆర్ఎస్ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. అమెరికాలోని భారతీయ విద్యార్థులు కూడా స్థానిక చట్టాలతో పాటు అక్కడి సమాజంలో వస్తున్న మార్పులను అర్థం చేసుకుని మసలుకోవాలని సూచించారు. అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్- డాలస్‌లో చదువుకుంటున్న భారతీయ విద్యార్థులతో కేటీఆర్ మాట్లాడారు. యూనివర్సిటీ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. గతంలో భారతీయులు అమెరికాలో ఉద్యోగాలు, చదువు కోసం ఎన్నో వ్యయ ప్రయాసలు పడేవారని కేటీఆర్ గుర్తు చేశారు. వేగంగా మారిన ప్రపంచ పరిణామాలతో అనేక సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో అమెరికాలో అవకాశాలు కూడా పెరిగాయని అన్నారు. ర్యాంకులు, గ్రేడ్ల కోసం కాకుండా జీవిత లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. కేవలం ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా సమాజంలో ప్రపంచంలో మంచి మార్పు తీసుకువచ్చే దిశగా ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చారు.

**అధికారంలోకి వచ్చాక ఐటీ మరింత అభివృద్ధి**

మంగళవారం డాలస్‌లో అక్కడి ఐటీ కంపెనీల యాజమాన్య ప్రతినిధులతో కూడా కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణలో తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత ఐటీ పరిశ్రమను మరింత విస్తృతంగా అభివృద్ధి చేస్తామన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఐటీ రంగంలో తెచ్చిన విప్లవాత్మక విధానాల వల్లే హైదరాబాద్‌లో ఐటీ పరిశ్రమ శరవేగంగా అభివృద్ధి చెందిందని చెప్పారు. ప్రభుత్వాలు, ఐటీ కంపెనీలు కలిసి పని చేస్తేనే ఏఐ రంగంలో దేశ యువత పోటీ పడగలుగుతుందన్నారు. అమెరికాలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో చిన్న, మధ్య తరహా ఐటీ కంపెనీలు భారత్‌లో ఖండాంతర సెంటర్లను ఏర్పాటు చేసే అవకాశముందని చెప్పారు. దీంతో ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాలకు కూడా ఐటీ రంగంవిస్తరించి ఉద్యోగ అవకాశాలు మెరుగు పడతాయని అన్నారు. తమ తొమ్మిదేళ్ల పాలనలో ఖమ్మం, వరంగల్, మహబూబ్‌నగర్, సిద్దిపేట, నిజామాబాద్, ఆదిలాబాద్ వంటి నగరాల్లోనూ ఐటీ హబ్‌లు నిర్మించామని తెలిపారు. అమెరికాలోని యువత భారత్‌లో పెట్టుబడులు పెట్టి మాతృభూమి రుణం తీర్చుకోవాలని కోరారు.


**కేసీఆర్ జీవితం స్ఫూర్తిగా...**

సాహసోపేత నిర్ణయాల ద్వారానే కలలు సాకారం అవుతాయనేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జీవితమే సాక్ష్యమని కేటీఆర్ అన్నారు. నలభై ఏళ్ల వయసులోనే తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించి అవహేళనలు ఎదురైనా 14 ఏళ్లు నిరంతర పోరాటంతో ప్రత్యేక రాష్ట్రాన్ని కేసీఆర్ సాధించారని చెప్పారు. అమెరికాలో విద్యాభ్యాసం పూర్తయిన తర్వాత తిరిగి భారత్‌కు వచ్చి కంపెనీలు ప్రారంభించాలని, ఆవిష్కరణల యుగంలో అవకాశాలు అందిపుచ్చుకోవాలని విద్యార్థులను కోరారు. భారత్‌లో సవాళ్లతో పాటు అవకాశాలు కూడా ఉన్నాయన్నారు. మేధో వలస భారత్‌కు పెను సవాలుగా మారిందంటూ, ప్రవాస భారతీయ విద్యార్థులు దేశ, తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# పంద్రాగస్టు నాటికి అన్ని భూసమస్యల పరిష్కారం

ఖమ్మం

స్వాతంత్ర్య దినోత్సవమైన పంద్రాగస్టు నాటికి రాష్ట్రంలోని రైతులకు ధరణి పోర్టల్ నుంచి విముక్తి కల్పిస్తామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆ తేదీ నాటికి భూభారతి చట్టం ద్వారా అన్ని రకాల భూ సమస్యలను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమాడు గ్రామంలో మంగళవారం జరిగిన రెవెన్యూ సదస్సుకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులతో కలిసి హాజరయ్యారు. ములుగుమాడులో భూముల రీసర్వే ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన సభలో పొంగులేటి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 413 గ్రామాలకు నక్షా కూడా లేదన్నారు. ములుగుమాడు తరహాలోనే నక్షాలు లేని ఐదు గ్రామాలను ఎంపిక చేసి భూముల రీసర్వేకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. దేశంలోని ఐదు ప్రముఖ సంస్థలకు ఈ బాధ్యతలు అప్పగించామని వెల్లడించారు. రెండు విధానాల (డ్రోన్లు, క్షేత్రస్థాయి సర్వే) ద్వారా రీసర్వే పూర్తిచేసి ప్రతి గ్రామానికి నక్షాను రూపొందిస్తామని వివరించారు. ప్రతి రైతు భూమికి కొలతలు వేసి, హద్దులు నిర్ణయిస్తామన్నారు. రాబోయే



35 రోజుల్లో లైసెన్స్‌డ్ సర్వేయర్లు ఆయా గ్రామాల్లో సర్వే చేస్తారని తెలిపారు. 3, 4 రోజుల్లోనే రాష్ట్రంలో 3,556 మంది రెవెన్యూ అధికారులను నియమిస్తామని చెప్పారు.

**దేశానికే ఆదర్శంగా భూభారతి**

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు తెచ్చిన భూచట్టాలు రైతులకు మేలు చేస్తే.. భారాస సర్కారు తెచ్చిన ధరణి చట్టం నిండా ముంచిందని దుయ్యబట్టారు. 1950, 1973లో కాంగ్రెస్ చేసిన భూసంస్కరణ చట్టాలతో రైతులకు భూమిపై హక్కులు లభించాయన్నారు. భారాస సర్కారు తెచ్చిన ధరణి చట్టం రైతుల హక్కులను కాలరాసిందని విమర్శించారు. భూసంస్కరణ చట్టంలో భాగంగా 26 లక్షల ఎకరాలను నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వాలు పంచితే.. భారాస వాటిని ధరణిలో పార్ట్-బీలో చేర్చిందని వెల్లడించారు. ఎసైన్డ్ భూములన్నింటిపైనా విచారణ జరిపి అర్హులైన హక్కుదారులకు వాటిని అందిస్తామని స్పష్టం చేశారు. భూభారతి చట్టం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.

**వరినాట్లకు ముందే రైతు భరోసా**

మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. ధరణి చట్టంతో రాష్ట్రంలో అనేక మంది రైతులు నిద్రలేని రాత్రులు గడిపారని, అలాంటి వారందరికీ భూభారతి చట్టం అండగా నిలుస్తుందన్నారు. ధరణి పోర్టల్‌తో వేలాది ఎకరాలకు అక్రమంగా పాసుపుస్తకాలు పొంది 'రైతుబంధు' పథకం అనుభవించిన వారికి 'రైతు భరోసా' దక్కదని చెప్పారు. వరి నాట్లకు ముందే అన్నదాతలకు రైతు భరోసా సాయం అందిస్తామని తెలిపారు. సీసీఎల్ఏ, రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి నవీన్‌మిత్తల్, ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్, ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి-బనకచర్ల అనుసంధానం ఒప్పుకోం

-మొదటిపేజీ తరువాయి

ఏ నీటిని గోదావరి-బనకచర్ల ద్వారా తరలిస్తుందని మంత్రి విమర్శించారు. గోదావరి-బసకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవడానికి శాయశక్తులా ప్రయత్నిస్తామని మంత్రి ఉత్తమ్ ప్రకటించారు.

**రూ.81,900 కోట్ల అంచనా వ్యయం.. మూడు దశల్లో నిర్మాణం**

పోలవరం-బనకచర్ల అనుసంధాన పథకంస్వీయ ఆదాయార్జన ప్రాజెక్టు అని ఏపీ ఆర్థిక శాఖ వెల్లడించింది. జలవిద్యుత్ ప్రాజెక్టులు, ఇళ్లు, పరిశ్రమలకు నీటి సరఫరా మొదలైనవాటి ద్వారా ఏటా రూ2,763 కోట్లను ఆర్జించే వీలుందని చెబుతోంది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ అధికారులకు సోమవారం ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో ఏపీ వెల్లడించింది. ఆ ప్రజెంటేషన్ తాలూకు సమాచారం 'ఆంధ్రజ్యోతి'కి అందింది. రూ.81,900 కోట్ల అంచనా వ్యయంలో 50 శాతం అంటే రూ.40,950 కోట్లు విదేశీ రుణంగా తీసుకోదలిచామని.. కేంద్రం 20 శాతం అంటే రూ.16,380 కోట్లు భరిస్తే.. రాష్ట్రం పది శాతం రూ.8,190 కోట్లు ఖర్చు చేస్తుందని.. మిగతా 20 శాతం వాటా అంటే రూ.16,380 కోట్లను ప్రైవేటు సంస్థల ద్వారా సమీకరిస్తామని ఏపీ ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూషకుమార్ వివరించారు. దేశంలోనే తొలిసారిగా వరద జలాలను ఎత్తిపోసే ఈ ప్రాజెక్టును మూడు దశల్లో చేపడతామని తెలిపారు. ప్రాజెక్టుపై నిర్మించే పంప్డ్ స్టోరేజీ జల విద్యుత్ ప్రాజెక్టుల ద్వారా రూ.201 కోట్లు, చెరో 200 మెగావాట్ల సామర్థ్యంతో కూడిన రెండు హైడ్రో పవర్ ప్రాజెక్టుల ద్వారా రూ.651 కోట్లు, గృహాలకు మంచినీటి సరఫరా ద్వారా రూ.213 కోట్లు, పరిశ్రమలకు నీటి సరఫరాతో రూ.1,699 కోట్లు.. మొత్తంగా ఏటా రూ.2,765 కోట్ల ఆదాయం వస్తుందని వెల్లడించారు. గోదావరికి వరదల సమయంలో రోజుకు రెండు టీఎంసీల చొప్పున 100 రోజుల్లో 200 టీఎంసీల నీటిని ఎత్తిపోస్తామని పేర్కొన్నారు.

**దశలవారీ నిర్మాణమిలా..**

పోలవరం-బనకచర్ల పథకం తొలి దశలో గోదావరి వరదనీటిని తాడిపూడి వరద కాలువ ద్వారా పోలవరం కుడి ప్రధాన కాలువను కలుపుతూ 175 కిలోమీటర్ల మేర ప్రకాశం బ్యారేజీ దాకా 5,000 క్యూసెక్కుల చొప్పున తరలిస్తారు. ఇందుకయ్యే ఖర్చు రూ.13,800 కోట్లు.

రెండో దశలో ప్రకాశం బ్యారేజీ నుంచి నీటిని బొల్లాపల్లి రిజర్వాయరు(150 టీఎంసీల సామర్థ్యంతో నిర్మిస్తారు)కు తీసుకెళ్తారు. ఇందుకు రూ.35,750 కోట్లు ఖర్చవుతుంది. మూడో దశలో బొల్లాపల్లి జలాశయం నుంచి బనకచర్ల హెడ్‌రెగ్యులేటర్‌కు నీటిని తరలిస్తారు. బొల్లాపల్లి వద్ద 200 మెగావాట్ల జలవిద్యుత్కేంద్రం నిర్మిస్తారు. 19.5 కిలోమీటర్ల టన్నెల్ తవ్వి సిద్ధాపురం చెరువును నీటితో నింపుతారు. దానిపై రూ.582 కోట్లతో 600 మెగావాట్ల సామర్థ్యం కలిగిన పంప్డ్ స్టోరేజీ విద్యుత్ ప్లాంటు నిర్మిస్తారు. అక్కడే 6.6 కిలోమీటర్ల మేర ఇంకో సొరంగం తవ్వుతారు. ఈ ప్రాంతంలో 200 మెగావాట్ల సామర్థ్యంతో జల విద్యుత్కేంద్రం నిర్మిస్తారు. అక్కడి నుంచి బనకచర్ల రెగ్యులేటర్ వరకు తీసుకెళ్లి నీటిని ఎత్తిపోస్తారు. ఈ ప్రక్రియ మొత్తానికి రూ.32,350 కోట్లు వ్యయమవుతుంది. కాగా, మొత్తంగా 80 లక్షల మంది ప్రజలకు తాగునీరు, 91.4 లక్షల హెక్టార్ల ఆయకట్టు స్థిరీకరణ, కొత్తగా 3 లక్షల హెక్టార్లకు సాగునీరు, పరిశ్రమలకు 20 టీఎంసీల నీరు ఇవ్వాలన్నది ఈ ప్రాజెక్టు లక్ష్యమని ఏపీ చెబుతోంది. ఈ పథకంపై కేంద్రం సానుకూలంగా స్పందించిందని, డీపీఆర్ సమర్పిస్తే నిధుల మంజూరుపై కార్యాచరణను ప్రకటిస్తామని కేంద్ర ఆర్థిక శాఖ హామీ ఇచ్చినట్లు ఢిల్లీ వెళ్లిన ఉన్నతాధికారుల బృందం సభ్యుడొకరు వివరించారు.

## మిస్ వరల్డ్ పోటీల ఖర్చు రూ.31 కోట్లు మాత్రమే

-మొదటిపేజీ తరువాయి

ఆరోపించడంపై మంత్రి మండిపడ్డారు. మొత్తం ఖర్చులో ఇప్పటి వరకు స్పాన్సర్ల ద్వారా రూ.21 కోట్లు వచ్చాయన్నారు. మిగతా రూ.10-12 కోట్లు ఇతర స్పాన్సర్లు ఇచ్చేలా ఒప్పందాలున్నాయన్నారు. ప్రభుత్వం తరఫున ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా ప్రపంచాన్నే రాష్ట్రానికి రప్పించి, తెలంగాణ గొప్పతనాన్ని చాటామని వెల్లడించారు. ఖర్చు విషయంలో చేసిన ఆరోపణలను నిరూపించాలని హరీశ్‌రావు, కేటీఆర్‌లకు సవాల్ విసిరారు. దీనిపై వారు చెప్పిన అబద్ధాలను ఒప్పుకోవాలని, ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేశారు. సచివాలయంలో మంగళవారం మరో మంత్రి పొన్నం ప్రభాకర్, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డి, పర్యాటకశాఖ సంచాలకులు హన్మంతు, స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ లక్ష్మిలతో కలిసి జూపల్లి విలేకరుల సమావేశం నిర్వహించారు. 'గత భారాస ప్రభుత్వం పర్యాటక ప్రమోషన్ వర్క్ కోసం రూ.115 కోట్లు ఖర్చు చేసింది. మిస్ వరల్డ్ పోటీల ద్వారా పర్యాటకం, హస్తకళలు, చేనేత ఉత్పత్తులకు మంచి ప్రమోషన్ వర్క్ జరిగింది. మిస్ ఇంగ్లాండ్‌పై కొందరు అనుచితంగా ప్రవర్తించారన్న ఆరోపణలను ఖండిస్తున్నాం. వీటిలో నిజం లేనందున ఎలాంటి కమిటీని నియమించలేదు. పోటీల విషయంలో కొందరు భారాస నేతలు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారు' అని జూపల్లి పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. మిస్ వరల్డ్ పోటీలను ప్రభుత్వం విజయవంతంగా నిర్వహించిందని, దీన్ని ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయని విమర్శించారు. మిస్ వరల్డ్ పోటీల సందర్భంగా చౌమహల్లా ప్యాలెస్‌లో ఇచ్చిన విందులో ఒక్కో ప్లేటుకు రూ. లక్ష ఖర్చు చేశారని జరుగుతున్న ప్రచారంపై ఒక విలేకరి ప్రశ్నించగా.. డైరెక్టర్ లక్ష్మి బదులిస్తూ.. అది అవాస్తవమని, ప్లేటుకు రూ. 8250 చొప్పున మాత్రమే ఖర్చు చేశామని తెలిపారు.

## రెవెన్యూ అధికారుల పల్లె బాట

హైదరాబాద్

పుష్కర కాలం తర్వాత రాష్ట్రంలో రెవెన్యూ అధికారులు మళ్లీ గ్రామాల బాట పట్టారు. భూభారతి చట్టం అమలులో భాగంగా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తూ భూసమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఉమ్మడి ఏపీలో 2012-13లో అప్పటి ప్రభుత్వ హయాంలో రెవెన్యూ సదస్సులు జరిగాయి. 2014లో తెలంగాణ ఏర్పాటైన తర్వాత రెవెన్యూ అధికారులు గ్రామాలకు వెళ్లి సదస్సులు నిర్వహించింది లేదు. 'ధరణి' అమలులోకి తెచ్చిన సమయంలో 2022లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రతిపాదించినా అది కార్యరూపం దాల్చలేదు. 2017లో భూరికార్డుల ప్రక్షాళన పేరుతో 1బి రికార్డులో ఉన్న హక్కుదారులకు నోటీసులు ఇచ్చి వివరణ కోరారే తప్ప భూసమస్యలకు పరిష్కారం చూపేలా సదస్సులు పెట్టలేదు. ఇప్పుడు భూభారతి చట్టంఅమల్లో భాగంగా మళ్లీ ఇన్నేళ్లకు రెవెన్యూ అధికారులు గ్రామాల బాట పట్టారు. రాష్ట్రంలోని 33 జిల్లాల పరిధిలో 621 మండలాలు ఉన్నాయి. 10,954 రెవెన్యూ గ్రామాల పరిధిలో ఈ సదస్సులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే 32 మండలాల పరిధిలో ప్రయోగాత్మకంగా రెవెన్యూ సదస్సు లు నిర్వహించారు. మిగిలిన మండలాల్లో జూన్ 20 తేదీ వరకు సదస్సులు నిర్వహించి ప్రజలు నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు.

**కేటగిరీ వారీగా దరఖాస్తుల స్వీకరణ**

రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల్లో న్యాయపరమైన చిక్కులు ఉన్న వాటిని మినహాయించి మిగిలిన భూవివాదాలకు ఆగస్టు 15 నాటికి పరిష్కారం చూపాలని ప్రభుత్వం అనుకుంది. దానికి అనుగుణంగానే ప్రస్తుతం కేటగిరీల వారీగా దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. 76 కేటగిరీలుగా సమస్యలను విభజించారు. ధరణి అమలులోకి వచ్చిన సమయంలో సిద్దిపేట జిల్లా ములుగులో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి కలెక్టర్, ఇతర రెవెన్యూ సిబ్బంది 15 రోజుల పాటు భూ సమస్యలపై అధ్యయనం చేశారు. సుమారు 270 సమస్యలు దృష్టికి రాగా అందులో 70 సమస్యలకు ధరణిలో పరిష్కార మార్గాలు లేవని గుర్తించారు. అలాంటి ఇబ్బందికి తావులేకుండా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటికీ భూభారతి ద్వారా పరిష్కారం చూపాలని ప్రభుత్వం రెవెన్యూ అధికారులకు దిశానిర్దేశం చేస్తోంది. అయితే సాంకేతికంగా జఠిలంగా ఉన్న భూసమస్యలను ఎలా పరిష్కరిస్తారో చూడాల్సి ఉంది. ప్రస్తుతం జరుగుతున్న రెవెన్యూ సదస్సుల్లో సాదాబైనామా దరఖాస్తులు అధికంగా వస్తున్నాయి. వీటిపై న్యాయపరమైన చిక్కులు ఉన్నాయి.

# సుశిక్షిత మూగ గూఢచారులు



వాసన పసిగట్టి ప్రమాదాన్ని కనిపెట్టే జాగిలాలను మాత్రమే ఇప్పటి వరకు మనం చూశాం. అయితే పైకి కనిపించని 'నిగూఢ దళాలు' కూడా వివిధ దేశాల సైన్యాలలో నిశ్శబ్దంగా పని చేసుకుంటూ పోతున్నాయి. అవి మందుపాతరలను కనిపెడతాయి. సముద్ర జలాల్లోని పేలుడు పదార్థాలను గుర్తిస్తాయి. సరిహద్దుల్లో చొరబాటు దారులను అడ్డుకుని, వారిపై దాడి కూడా చేస్తాయి. శిక్షణ పొందిన ఈ మూగజీవులు.. ప్రపంచ దేశాల ఆర్మీలకు గొప్ప 'మార్మిక' శక్తిగా తోడ్పడుతున్నాయి.

**మహా తెలివైన 'హీరో ర్యాట్స్'**

దశాబ్దాల అంతర్యుద్ధంతో మందుపాతరల భూమిగా మారిన కాంబోడియా ఆనాటి మందుపాతరలను కనిపెట్టి, వాటిని శక్తిహీనం చేసేందుకు ఎలుకల సహాయం తీసుకుంటోంది. శిక్షణ పొందిన 'ఆఫ్రికన్ జెయింట్ పౌచ్డ్ ర్యాట్స్' లేదా 'హీరో ర్యాట్స్' అనే ఆ ఎలుకలు మందుపాతరలు కచ్చితంగా గుర్తిస్తున్నాయి. ఉక్రెయిన్, ఇజ్రాయెల్, ఇంకా అనేక యూరోపియన్ దేశాల సైన్యాలు కూడా హీరో ర్యాట్స్ దళాన్ని ఏర్పాటు చేసుకున్నాయి. ఈ హీరో ర్యాట్స్ సబ్ సహారా ఆఫ్రికాకు చెందినవి.

టెక్నాలజీ సైతం పసికట్టలేని టి.ఎన్.టి. (ట్రైనైట్రోటోల్యూన్) వంటి పేలుడు పదార్థాల సూక్ష్మ జాడలను కూడా ఇవి తమ ఆఘ్రాణ శక్తితో గుర్తించగలవు. 45 సెంటీమీటర్ల పొడవైన శరీరంతో, దాదాపు అర మీటరు పొడవున్న తోకలు కలిగి ఉండే హీరో ర్యాట్స్.. ఇంటి ఎలుకల కంటే కాస్త పెద్దవిగా, చిన్న పిల్లిని పోలి ఉంటాయి. భూమి లోపల ఉన్న మందుపాతరలపై అవి పేలకుండా నడిచేంత తేలికగానూ ఉంటాయి. మొజాంబిక్, అంగోలా దేశాల సైన్యంలో కూడా ఈ 'హీరో ర్యాట్స్' దళాలు ఉన్నాయి.

**డిటెక్టర్‌ల కంటే మెరుగైనవి!**

ఒక హీరో ర్యాట్ టెన్నిస్ కోర్టు విస్తీర్ణంలో ఉండే భూమి లోపలి ప్రాంతాన్ని కేవలం 30 నిమిషాల్లో స్పష్టంగా గాలించగలదు. ఇదే పని చేయడానికి మనుషులకు కొన్ని రోజులు పడుతుంది. పైగా ఒక్కోసారి ప్రాణానికే ముప్పు వాటిల్లవచ్చు. హీరో ర్యాట్స్‌కి ఒక ఏడాది కంటే తక్కువ సమయంలో పూర్తి శిక్షణ ఇవ్వవచ్చు. ఇవి 6 నుంచి 8 సంవత్సరాలు జీవిస్తాయి. వాటి జీవితకాలంలో ఎక్కువ కాలాన్ని సైన్యంలో ఉపయోగించుకోవచ్చు.

బెల్జియంలోని స్వచ్ఛంద సేవా సంస్థ ఎ.పి.ఒ.పి.ఒ. (యాంటీ పర్సనల్ లాండ్‌మైన్స్ డిటెక్షన్ ప్రొడక్ట్ డెవలప్‌మెంట్) ఈ ఎలుకలకు శిక్షణ ఇస్తోంది. 'హీరో ర్యాట్స్' అని బ్రాండ్ చేసి, వివిధ దేశాల సైన్యాల అవసరాలకు సరఫరా చేస్తోంది. మెటల్ డిటెక్టర్లు గుర్తించలేని ప్లాస్టిక్ మందుపాతరలను కూడా గుర్తించే నైపుణ్యం వీటికి ఉంది. మానవ కఫం నమూనాలలో క్షయవ్యాధిని కూడా గుర్తించే విధంగా వీటికి శిక్షణ ఇస్తున్నారు.

**సరిగ్గా బాంబు ఉన్న చోటుకు..**

కంబోడియా, ఉక్రెయిన్‌లు ఈ హీరో ర్యాట్స్‌ని మందుపాతరల ఏరివేతకు ప్రయోగిస్తుండగా.. ఇజ్రాయెల్ భద్రతా దళాలు విమానాశ్రయాల్లో లగేజీలలోని పేలుడు పదార్థాలను పసిగట్టేందుకు ఉపయోగిస్తున్నాయి. బాంబు వాసన పసిగట్టే జాగిలాలకు ఇవి దీటైనవి. కుదురుగా, వేగవంతంగా, ఎవరి గమనింపులోకీ వెళ్లకుండా ఈ ఎలుకలు ఉగ్రవాద ముప్పును ముందస్తుగా గుర్తించి, ముప్పును తప్పించటానికి సహాయపడతాయి. ఇప్పుడు రష్యా కూడా వీటిని ఉపయోగించుకుంటోంది.

**భారత్‌కు తేనెటీగల దళం**

ప్రపంచంలోని వివిధ దేశాల సైన్యం ఎలుకల సహాయం తీసుకుంటున్నట్లే.. మనదేశం సరిహద్దుల భద్రత, రక్షణల కోసం తేనెటీగల్ని పెంచుతోంది. నిరంతరం అస్థిరంగా ఉండే బంగ్లాదేశ్ సరిహద్దులో సరిహద్దు భద్రతా దళం (బి.ఎస్.ఎఫ్.) తేనెటీగలను మోహరించింది. చొరబాట్లతోపాటు, స్మగ్లింగ్‌ను కూడా అరికట్టేందుకు పశ్చిమ బెంగాల్‌లోని నాడియా జిల్లాలో, బి.ఎస్.ఎఫ్. 32వ బెటాలియన్ ముళ్లతీగల కంచెల వెంట పెట్టెల్ని వేలాడదీసి వాటిల్లో తేనెటీగల్ని పెంచుతోంది. తేనెకు తేనె... భద్రతకు భద్రత! ఈ పెట్టెల లోపల ఉండే తేనెటీగల గుంపు... స్మగ్లర్లు, చొరబాటు దారులను అడ్డుకుంటుంది. కంచెలను దాటేందుకు ప్రయత్నించే వారిపైన ఆ గుంపు తక్షణం మూకుమ్మడి దాడి చేస్తుంది. తేనెటీగల కోసం ఆ సమీపంలో తేనెనిచ్చే పూల మొక్కలను పెంచుతున్నారు. బి.ఎస్.ఎఫ్. సిబ్బందికి తేనెటీగల పెంపకంలో సైన్యం శిక్షణనిస్తోంది.

**నీళ్ల అడుగున.. నిగూఢాల ఛేదన**

ప్రపంచ దేశాల్లోని వివిధ నావికా దళాలు సముద్రంలోని అత్యంత తెలివైన జీవుల్ని తమ కార్యకలాపాలకు ఉపయోగించుకుంటున్నాయి. అమెరికా నావికాదళం ఇందుకోసం సముద్ర క్షీరదాల కార్యక్రమం (మెరైన్ మమ్మల్ ప్రోగ్రామ్) చేపట్టింది. నీటి అడుగున పొంచి ఉండే మైన్ల ప్రమాదాలను గుర్తించడానికి, నావికా దళం ఆస్తులను రక్షియిచుడానికి డాల్ఫిన్లు, 'కాలిఫోర్నియా సీ లయన్స్'కు యూఎస్ శిక్షణ ఇస్తోంది. డాల్ఫిన్లు, వాటి సహజసిద్ధమైన ధ్వని గ్రాహ్యతా నైపుణ్యంతో యంత్రాల కంటే కూడా కచ్చితంగా.. మునిగిపోయిన పేలుడు పదార్థాలను గుర్తించగలవు. అవి వేగంగా ఉంటాయి. తెలివిగా ఉంటాయి. సముద్ర గర్భంలోని వస్తువుల్ని, డైవర్లను గాలించేమిధయిగా వాటికి శిక్షణ ఉంటుంది. రష్యా కూడా నీటి అడుగున నిఘా, గూఢచర్యం వంటివాటి కోసం డాల్ఫిన్ లకు శిక్షణ ఇవ్వటం మొదలు పెట్టింది.

# ప్రధాన పార్టీల్లో అంతర్గత రగడ

-మొదటిపేజీ తరువాయి

లుకలుకలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువని చెప్పే కాంగ్రెస్ పార్టీలో ఇలాంటివి సహజమే అయినా క్రమశిక్షణకు మారుపేరని భావించే బీజేపీ, ఏకఛత్రాధిపత్యం కింద నడిచే ప్రాంతీయ పార్టీ బీఆర్‌ఎస్‌లో కూడా రాజకీయ రచ్చ కొనసాగుతుండటం గమనార్హం. అయితే గ్రూపులు, గొడవలకు పుట్టినిల్లు లాంటి కాంగ్రెస్ పార్టీలో రహస్య కొట్లాటలు జరుగుతుంటే, బీజేపీ, బీఆర్‌ఎస్‌లలో మాత్రం విభేదాలు బహిరంగమవుతుండటం మరో విశేషం.

**కాంగ్రెస్‌లో పదవులు, ప్రాధాన్యం రభస**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతోంది. ఏడాదిన్నరలోనే ప్రభుత్వ పాలన, ప్రభుత్వ.. పార్టీ పదవులు, ప్రాధాన్యత, మంత్రివర్గ విస్తరణ, మంత్రుల వ్యవహారశైలి తదితర అంశాలు చర్చనీయాంశమవుతున్నాయి. అంతర్గత విభేదాలకు, ఫిర్యాదులకు కారణమవుతున్నాయి. ముఖ్యంగా మంత్రివర్గ విస్తరణ అంశం ఏడాదిన్నర తర్వాత కూడా కొలిక్కి రావడం లేదు. ఎన్నిసార్లు ఢిల్లీ చుట్టూ తిరిగినా, హైదరాబాద్‌లో చర్చలు జరిగినా తేలడం లేదు. అదిగో విస్తరణ...ఇదిగో విస్తరణ అంటూ ఎప్పటికప్పుడు దాటవేతతో విసుగు వచ్చిన ఇద్దరు ఆశావహ ఎమ్మెల్యేలు.. కేబినెట్‌లో బెర్తు కేటాయించకపోతే తమ దారి తాము చూసుకుంటామని సన్నిహితుల వద్ద నిరసన గళం విన్పించినట్టుగా బయటకు రావడం పార్టీలో కలకలం రేపింది. మరోవైపు పదవుల లొల్లి కూడా ఆ పార్టీని కుదిపేస్తోంది. చాలా కాలం తర్వాత నియమించిన కమిటీల్లో కొంత సామాజిక న్యాయ కోణం కనిపించినా సీనియర్లు, జూనియర్లు అనే విభేదాలు మరింత పెరిగాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. జూనియర్లకు, ప్యారాచూట్ల (బయటి పార్టీల నుంచి వచ్చిన వారికి)కు కమిటీల్లో ప్రాధాన్యతనిచ్చారనే అసంతృప్తి వ్యక్తమవుతుండటం గమనార్హం. ఇంకోవైపు మహిళా కాంగ్రెస్ నేతలు గాంధీభవన్‌లోని టీపీసీసీ అధ్యక్షుడి చాంబర్ ముందు తమకు ప్రాధాన్యత లభించడం లేదంటూ ధర్నాకు దిగడం కూడా చర్చనీయాంశమైంది. అయితే, టీ కప్పులో తుపాను మాదిరి ఆ వివాదం ముగిసినా, పార్టీలో ప్రాధాన్యత అంశం అంతర్గతంగా అగ్గిని రాజేస్తూనే ఉంది.

**మంత్రులపై ఫిర్యాదులు..పాలనపై విమర్శలు**

సీఎంకు, మంత్రులకు మధ్య సఖ్యత లేదనే అభిప్రాయం వ్యక్తమవుతుండగా, కొందరు మంత్రుల పనితీరుపై ఎమ్మెల్యేలు ఫిర్యాదులు చేసేంతవరకు పరిస్థితి వెళ్లిపోయింది. ఇక రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై కూడా పార్టీలో తీవ్రంగానే చర్చ జరుగుతోంది. ఎంత చేసినా ప్రజల మన్ననలు రావడం లేదని పార్టీ నేతలు చెబుతుంటే, తాము చేసినవన్నీ పార్టీ ప్రజల్లోకి తీసుకెళ్లడం లేదనే అభిప్రాయంతో ప్రభుత్వ పెద్దలున్నారు. ఈ క్రమంలో వీలున్నంత త్వరగా మంత్రివర్గ విస్తరణ జరగాల్సిందేనని, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి పట్టు నిరూపించుకోకపోతే పార్టీ గ్రాఫ్ డౌన్ కావడం ప్రారంభమవుతుందని కాంగ్రెస్ నేతలే బహిరంగ వ్యాఖ్యలు చేస్తుండడం గమనార్హం.

**గులాబీకి 'కుటుంబ ముల్లు' పోటు**

బీఆర్‌ఎస్‌లో ఇప్పుడు ఎమ్మెల్సీ కవిత వ్యవహారం ప్రకంపనలు సృష్టిస్తోంది. పార్టీలో ఆమె ఇప్పుడు రె'బెల్స్' మోగిస్తున్నారు. తండ్రి కేసీఆర్‌ను విమర్శించకుండా వ్యూహాత్మక వ్యాఖ్యలు చేస్తూ, ప్రశ్నలు వేస్తూ గులాబీ పార్టీకి కొరకరాని కొయ్యగా మారిపోయారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. వాస్తవానికి వరంగల్‌లో పార్టీ రజతోత్సవ సభకు ముందు అంతర్గత చర్చలకే పరిమితమైన ఆమె, ఆ తర్వాత గేర్ మార్చారు. సభ నిర్వహణ గురించి కేసీఆర్‌కు స్వదస్తూరితో రాసిన లేఖ బీఆర్‌ఎస్‌లో అశాంతిని బహిర్గతం చేసింది. ఆ లేఖ లీక్ కావడం, ఆ లీకేజీ వెనుక ఎవరున్నారన్న దానిపై చర్చోపచర్చలు జరుగుతుండడం అటు బీఆర్‌ఎస్‌నే కాదు, ఇటు రాష్ట్ర రాజకీయ వర్గాలను కూడా కుదిపేశాయి. కేసీఆర్ దేవుడని, అయితే ఆయన చుట్టూ దెయ్యాలున్నాయం టూ కవిత చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారాన్నే రేపాయి. అమెరికా నుంచి వచ్చిన వెంటనే శంషాబాద్ విమానా శ్రయంలోనే ఆమె పేల్చిన బాంబు మంటలు ఇంకా చల్లారలేదు. ఆ తర్వాత ఆమె స్పీడ్ మరింత పెంచారు.

**ఇష్టాగోష్టిలో బాంబు పేల్చిన కవిత**

మీడియాతో ఇష్టాగోష్టి పేరుతో కవిత మరో రాజకీయ ఆటం బాంబు పేల్చారు. బీజేపీతో పొత్తు కుదుర్చుకునేందుకు బీఆర్‌ఎస్‌లో ప్రయత్నాలు జరుగుతున్నాయని, దాన్ని అడ్డుకుంటున్నందుకే తనను బయటకు పంపాలని చూస్తున్నారంటూ కవిత చేసిన వ్యాఖ్యలు అధినేత కేసీఆర్‌ను సైతం ఇరకాటంలో పడేశాయి. అంతటితో ఆగని కవిత తెలంగాణ జాగృతి పేరుతో బలోపేతం అయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. బీఆర్‌ఎస్‌తో సమాంతరంగా జాగృతిని తీసుకెళ్తానని చెప్పకనే చెపుతున్న ఆమె, పరోక్షంగా పార్టీని సవాల్ చేస్తూ ధర్నాకు దిగుతున్నారు. కేసీఆర్‌కు కాళేశ్వరం విచారణ కమిషన్ నోటీసులు ఇవ్వడానికి నిరసనగా చేపడుతున్న ధర్నాతో.. బీఆర్‌ఎస్ చేయలేని పనిని తాను చేస్తున్నానని పార్టీ కేడర్‌కు సంకేతాలిచ్చే ప్రయత్నాలు చేస్తుండడం గమనార్హం. ఈ కుటుంబ పంచాయతీ కేడర్‌ను అయోమయానికి గురి చేస్తోంది. ఇలావుండగా.. ఎప్పుడూ లేని విధంగా ఇటీవల హరీశ్‌రావు ఇంటికి కేటీఆర్ వెళ్లడం కూడా అటు బీఆర్‌ఎస్‌లోనూ, ఇటు రాజకీయ వర్గాల్లోనూ చర్చకు దారి తీస్తోంది. ఇంత జరుగుతున్నా.. కేటీఆర్ నాయకత్వాన్ని ప్రశ్నించే రీతిలో కవిత అస్త్రాలు సంధిస్తున్నా కేసీఆర్ మాత్రం మౌన ముద్రలోనే ఉండడం గమనార్హం.

**కమలం.. కలహాల కాపురం**

సాధారణంగా బీజేపీలో అంతర్గత విభేదాలు బహిర్గతం కావు. ఆర్‌ఎస్‌ఎస్, వీహెచ్‌పీ భావజాలంతో నడిచే ఆ పార్టీలో ఎంతటి వివాదాలు, భిన్నాభిప్రాయాలైనా లోలోపలే పరిష్కరించుకుంటారు. కానీ తెలంగాణ బీజేపీలో మాత్రం పరిస్థితి ఇందుకు విరుద్ధంగా ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు గ్రూపులుగా విడిపోయి వ్యవహరిస్తున్నారనే చర్చ జరుగుతోంది. ఎమ్మెల్యేల మధ్య సఖ్యత లేదని, ఎంపీల్లోని ఏ ఇద్దరూ ఒక్కచోట కూర్చుని మాట్లాడుకునే పరిస్థితి లేదని ఆ పార్టీ వర్గాలే వ్యాఖ్యానిస్తున్నాయి. ఇక పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక విషయంలో పెద్ద రచ్చే నడుస్తున్నట్లు తెలుస్తోంది. ఎంతగా అంటే అసలు ఏ నాయకుడిని ఎంపిక చేయాలో పార్టీ అధిష్టానానికి కూడా అంతుపట్టనంతగా ఈ పదవి కోసం నేతలు పోట్లాడుకుంటున్నట్టు బీజేపీలో జరుగుతున్న పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. కేంద్రమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఏడాది తర్వాత కూడా కిషన్‌రెడ్డినే రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్నారంటే ఆ పార్టీలో పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. జిల్లా పార్టీ అధ్యక్షుల ఎంపిక వ్యవహారంలోనూ బహిరంగ విమర్శలు వ్యక్తమయ్యాయి.

**రాజాసింగ్ టార్గెట్ ఎవరో?**

రాష్ట్ర బీజేపీలో కీలక నేతగా, ఫైర్‌బ్రాండ్‌గా గుర్తింపు పొందిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రచ్చ రచ్చ చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు పార్టీ నుంచి సస్పెండ్ అయ్యి, ఆ తర్వాత మళ్లీ పార్టీలోకి వచ్చి కమలం గుర్తుపైనే ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు. అయితే, ఈసారి ఎన్నికల్లో గెలిచిన తర్వాత రాజాసింగ్ స్టైల్ మార్చారు. ఎప్పటిలాగా ఎంఐఎంను కాకుండా ఈసారి సొంత పార్టీ నేతలనే టార్గెట్ చేస్తూ వస్తున్నారు. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు పార్టీలో పెద్ద చర్చకే దారి తీస్తున్నాయి. 'మా పార్టీ నేతలకు ప్యాకేజీలు ఇస్తే ఏ పార్టీనయినా విలీనం చేసుకుంటారు..' అంటూ ఆయన వ్యాఖ్యానించడం తీవ్ర దుమారాన్ని రేపింది. ఆయన్ను మరోమారు సస్పెండ్ చేస్తారనేంత వరకు ఈ వ్యవహారం వెళ్లింది. అయితే ఆ అంశంపైనా ఆయన తీవ్రంగా స్పందించారు. తనను సస్పెండ్ చేస్తే ఒక్కొక్కరి జాతకాలు బయట పెడతానంటూ హెచ్చరించడం పార్టీ నేతలను ఇరకాటంలో పెట్టింది. ఈ నేపథ్యంలో ఆయన అసలు రాష్ట్ర పార్టీలో ఎవరిని టార్గెట్ చేశారన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. రాష్ట్ర శాఖ అధ్యక్షుడి ఎంపిక, పార్టీ ఎమ్మెల్యే చేస్తున్న వివాదాస్పద వ్యాఖ్యల విషయంలో.. అధిష్టానం పట్టీపట్టనట్టుగా ఉండటం, ఎలాంటి జోక్యం చేసుకోకపోవడం పార్టీ వర్గాల్లో హాట్‌టాపిక్ అవుతోంది. ఈ విధంగా.. ఎన్నికలకు మూడేళ్లకు పైగా సమయం ఉన్నప్పుడే ఈ మూడు ప్రధాన పార్టీల్లో జరుగుతున్న లొల్లి, అసెంబ్లీ ఎన్నికల నాటికి ఎంత తీవ్రంగా మారుతుందోనన్న చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది.

## జీ7 నుంచి భారత్‌కు రాని ఆహ్వానం..

ఇంటర్నెట్ డెస్క్

కెనడాలోని అల్బెర్టాలో ఈ నెల 15 నుంచి 17 వరకు జరగనున్న జీ7 సదస్సుకు భారత్‌కు ఇంకా ఆహ్వానం అందలేదు. దీంతో ఆరేళ్లలో తొలిసారి ఈ సదస్సుకు ప్రధాని మోదీ దూరంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. భారత్–పాక్‌ల మధ్య మధ్యవర్తిత్వం చేయడానికి అమెరికాను అనుమతించిన తర్వాత ఇది మరో దౌత్యపరమైన భంగపాటేనని పేర్కొంది. కెనడాలో జరగనున్న జీ7 సదస్సులో పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు, రష్యా–ఉక్రెయిన్‌ల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధంతో పాటు ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లపైనా చర్చించే అవకాశం ఉంది. అయితే, ఈ సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యే అవకాశం లేదని సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని మోదీకి ఇంకా ఆహ్వానం పంపలేదని తెలిసింది. ఒకవేళ ఆహ్వానం వచ్చినా.. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని మోదీ అక్కడికి వెళ్లకపోవచ్చనే వాదన ఉంది. దీంతో జీ7లో ప్రధాని మోదీ పాల్గొనకపోవడం ఆరేళ్లలో తొలిసారి అవుతుంది. పాక్ ఆర్మీ చీఫ్ భారత్‌పై విషం చిమ్మారు – సీడీఎస్ అనిల్ చౌహాన్ ఇదే అంశంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, జపాన్, ఇటలీ, కెనడాతోపాటు జర్మనీ అధినేతలు జీ7 సదస్సులో పాల్గొననున్నారని, వీరితోపాటు బ్రెజిల్, మెక్సికో, దక్షిణాఫ్రికా, ఉక్రెయిన్, ఆస్ట్రేలియా దేశాధినేతలకు ఆహ్వానం అందిందని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ వెల్లడించారు. 2014కు ముందుకు జీ8గా ఉండేదని, నాటి ప్రధాని మన్మోహన్‌కు అప్పట్లో ఆహ్వానం వచ్చేదన్నారు. 2014 తర్వాత ఈ సంప్రదాయం కొనసాగినప్పటికీ.. ఆరేళ్లలో తొలిసారి మన ప్రధానికి ఆహ్వానం అందలేదన్నారు. ఎలా చూసినా.. దౌత్యపరంగా ఇదో భంగపాటేనన్నారు. ఇదిలాఉంటే, జీ7 దేశాల్లో భారత్ లేకున్నప్పటికీ.. నిర్వహణ దేశాల ఆహ్వానం మేరకు మన ప్రధాని ఆ శిఖరాగ్ర సదస్సుల్లో పాల్గొంటున్నారు. గతేడాది ఇటలీ వేదికగా జరిగిన సదస్సుకు భారత్‌తోపాటు ఆఫ్రికా, దక్షిణఅమెరికా, పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు పాల్గొన్నాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా పాల్గొని తన గళాన్ని వినిపించారు.

## గ్లోబల్ డిజిటల్ లీడర్‌గా భారత్

బ్రెజీలియా

బ్రిక్స్ దేశాల మధ్య సైబర్ భద్రత మరింత బలోపేతం కావాలని కేంద్ర కమ్యూనికేషన్స్, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆకాంక్షించారు. స్టార్టప్ అభివృద్ధి, టెలీ కమ్యూనికేషన్స్, డేటా ప్రొటెక్షన్ చట్టం, డిజిటల్ స్కిల్స్ తదితర కార్యక్రమాలు భారత్‌ను గ్లోబల్ డిజిటల్ లీడర్‌గా నిలబెడుతున్నాయన్నారు. డిజిటల్ ప్రగతికి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దూరదృష్టి, నాయకత్వమే కారణమని స్పష్టం చేశారు. బ్రెజిల్ రాజధాని బ్రెజీలియాలో నిర్వహించిన 11వ బ్రిక్స్ కమ్యూనికేషన్స్ మం త్రుల సమావేశంలో భారత తరపున ప్రతినిధిగా కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హాజరయ్యారు. భారతదేశ డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్(డీపీఐ)లో ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న డిజిటల్ మార్పు జరుగుతోందని కేంద్రమంత్రి వివరించారు. డిజిటల్ సమావేశం ఒక జాతీయ లక్ష్యమే కాదని, అది ప్రపంచ అవసరమని పెమ్మసాని స్పష్టం చేశారు. ఆ క్రమంలో ఆధార్, యూపీఐ సహా తదితర అంశాల్లో భారత్ ఏ విధంగా డిజిటల్ చైతన్యం సాధించిందనేది ఈ సందర్భంగా ఆయన సోదాహరణగా వివరించారు. ఆధార్ ద్వారా 95 కోట్ల మందికి పైగా ప్రజలకు భరోసా కలిగించే డిజిటల్ ఐడెంటిటీ లభించిందన్నారు. దీని వల్ల ప్రభుత్వ, ప్రైవేట్ సేవలకు మరింత సౌలభ్యమైందని చెప్పారు. యూపీఐ ద్వారా జరిగే డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచ డిజిటల్ లావాదేవీల్లో 46 శాతం వాటా భారత్‌దేనని గుర్తు చేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ఒక స్థిరమైన, అంచనా వేయదగిన డిజిటల్ వ్యవస్థను నిర్మించిందని వివరించారు. అలాగే బ్రిక్స్ దేశాల మధ్య డీపీఐ సహకారం పెంచుకోవాల్సి ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక సమావేశం, ప్రభావంతమైన పాలనకు డీపీఐ ఒక కీలక సాధనమని పేర్కొన్నారు. ఇక టెలికం మోసాలను ఎదుర్కొనే సంచార్ సాథీ కార్యక్రమం గురించి మంత్రి డాక్టర్ పెమ్మసాని సోదాహరణగా వివరించారు.

**ఈ సదస్సులోని ప్రధాన అంశాలు..**

కనెక్టివిటీ, స్థిరమైన స్పేస్ వినియోగం, పర్యావరణ బాధ్యత, డిజిటల్ ఎకో సిస్టమ్‌లన్నీ బ్రిక్స్ లక్ష్యాలతో సారూప్యంగా ఉన్నాయన్నారు. భారత్ 2.18 లక్షల గ్రామాలకు భారత్ నెట్ ద్వారా కనెక్టివిటీ కల్పించడం, 95 శాతం జనాభాకు దేశీయ 4జీ టెక్నాలజీని అందించడం, కేవలం రెండేళ్లలో 4.70 లక్షల 5జీ సైట్లు ఏర్పాటు చేయడం, లోకల్ 5జీ ఉత్పత్తిని ప్రోత్సహించడం, అలాగే ప్రపంచంలోనే తక్కువ డేటా రేట్లు అందిస్తున్న అంశాలను ఈ సందర్భంగా పెమ్మసాని వివరించారు. సరైన స్పెక్ట్రం నిర్వహణ, బాధ్యతాయుతమైన స్పేస్ ట్రాఫిక్ నియంత్రణ కోసం బ్రిక్స్ దేశాల సహకారం అవసరమని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పిలుపు నిచ్చారు.

## ట్రంప్ ఫోన్ కాల్‌తో కాల్పుల విరమణ



భోపాల్: పహల్గాం దాడి అనంతరం పాకిస్థాన్ ఉగ్రమూకల పీచమణిచేందుకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు ప్రధాని నరేంద్ర మోదీ లొంగిపోయారని విమర్శించారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరిగిన పార్టీ కన్వెన్షన్‌లో పాల్గొని రాహుల్ ప్రసంగించారు. "ఆపరేషన్ సిందూర్ ప్రారంభం కాగానే.. మోదీకి ట్రంప్ ఫోన్ చేశారు. మోదీజీ.. ఏం చేస్తున్నారని ఫోన్‌లో ట్రంప్ అడిగారు. నరేందర్ .. సరెండర్ అనగానే మోదీ కాల్పుల విరమణ ప్రకటించారు. ట్రంప్ ఆదేశాలను తూచా తప్పకుండా మోదీ పాటించారు " అని విమర్శించారు. హనీమూన్‌కి వెళ్లిన జంట అదృశ్యం.. భర్త మృతదేహం గుర్తింపు "అమెరికా బెదిరింపులను సైతం లెక్క చేయకుండా ఇందిరా గాంధీ హయాములో 1971లో పాకిస్థాన్‌ను భారత్ విచ్ఛిన్నం చేసింది. అగ్రరాజ్యాలకు కాంగ్రెస్ వ్యతిరేకంగా పోరాడింది. ఎప్పటికీ తలవంచదు. గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్.. వీరంతా అగ్రరాజ్యాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధులే"అని అన్నారు.

## నైజీరియాలో జలవిలయం.. 700 మంది మృతి!

న్యూ ఢిల్లీ

;ఆఫ్రికా దేశం ను భారీ వర్షాలు ముంచెత్తాయి. ఈ వర్షాల కారణంగా సంభవించిన వరదలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. నైగర్ రాష్ట్రంలోని మోక్వా పట్టణంలో భారీ వరదలతో మరణించినవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. దాదాపు 700 వందల వరకూ ప్రాణాలు కోల్పోయినట్లు అంచనా గురువారం ఉదయం అకస్మాత్తుగా కుండపోత వర్షం కురవడంతో దాదాపు ఐదు గంటల్లోనే భారీ వరద పట్టణాన్ని ముంచెత్తిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ వరదలకు ఇప్పటి వరకూ 200కి పైగా మృతదేహాలను గుర్తించారు. మరో 500 మంది ఆచూకీ గల్లంతైంది. వారంతా వరదల్లో కొట్టుకుపోయి ప్రాణాలు కోల్పోయి ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. గల్లంతైన వారిలో ఎవరూ సజీవంగా ఉండే అవకాశం లేనందున సహాయక చర్యలు నిలిపివేస్తున్నట్లు స్థానిక అధికారి ముసా కాంబోకు విలేకరులకు తెలిపారు.నైగర్ రాష్ట్రంలో వాణిజ్యపరంగా మోక్వా కీలక ప్రాంతం. ఇక్కడ భారీ ఎత్తున క్రయవిక్రయాలు జరుగుతుంటాయి. ముఖ్యంగా రైతులు తమ పంట ఉత్పత్తులను అమ్ముకోవడానికి ఇక్కడికి వస్తుంటారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతాన్ని అకస్మాత్తుగా వరదలు ముంచెత్తడంతో ప్రాణ నష్టం అధికంగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. పట్టణానికి రాకపోకలు సాగించే రెండు రోడ్లు, రెండు బ్రిడ్జీలు పూర్తిగా ధ్వంసం అయ్యాయన్నారు. ఇక ఈ వదరలకు వేలాది మంది నిరాశ్రయులయ్యారు. వందలాది ఇళ్లు కొట్టుకుపోయాయి. అనేక మంది గాయపడ్డారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతోనే బాల్యానికి స్వేచ్ఛ



ఇష్టం లేని పనిని వివిధ కారణాల వల్ల బలవంతంగా చేయిస్తూ శ్రమ దోపిడీకి గురి చేయడమే బానిసత్వం. పిల్లలవద్ద బలవంతంగా పని చేయించుకోవడం, బలవంతపు పెళ్ళిళ్ళు, ఇళ్ళల్లో వెట్టి చాకిరి, వ్యవసాయ కూలీలు, పిల్లలను అమ్మడం, ఇటుక బట్టీలు, బలవంతపు పడుపు వృత్తి, పిల్లల అక్రమ రవాణా లాంటి వివిధ రూపాలలో బానిసత్వం కనిపిస్తున్నది. భయ పెట్టీ, హింసించి, మోసగించి, బెదిరించి, వివిధ రకాలుగా శ్రమ దోపిడీ జరగడం అనునిత్యం జరుగుతున్నదే. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి జరిగితే తప్ప పరిష్కారం లేదని విజ్ఞుల భావన. ప్రభుత్వాలు పలు పథకాలు చేపట్టినా ఇంకా అధిక శాతం పిల్లలు విధి లేక బాలకార్మికులు గానే ఉండి పోతున్నారు. బాలల శ్రేయస్సుకు కృషి జరుగుతున్నా ఆచరణలో ఫలితాలు కానరావడం లేదు. పాఠశాల సౌకర్యాలు లేక కొందరు, అవి ఉన్నా వివిధ కారణాల రీత్యా బడికి వెళ్లలేక మరికొందరు బాలలు తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారమయం చేసుకుంటున్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలతో ముడివడి సంక్షేమ పథకాలకు నోచుకోక, చదువు చెప్పించే స్థోమత లేక ఎందరో పేద తల్లిదండ్రులు గత్యంతరం లేని స్థితిలో చిన్నారులపై భారాన్ని మోపుతున్నారు. హోటళ్లు, కిరాణా దుకాణాలు, ఫ్యాక్టరీలు, మిల్లులు, క్వారీలు, గనులకు తమ పిల్లలను పనికి పంపుతున్నారు. వ్యవసాయ పను లకు కొందరు బాలలు వెళు తున్నారు. చివరికి కొందరు పిల్లలను భిక్షాటన వృత్తిలోకి బలవంతంగా నెడుతున్నారు. వివిధ రంగాలలో బాలకార్మికు లు అవస్థలు పడుతూ అనుక్షణం శ్రమిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పెద్దలు చేయాల్సిన పనులను సైతం వీరే చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదిలి బాలల చేత వెట్టిచాకిరీ చేయించు కుంటున్నా, వారికి విముక్తి కలిగించాలన్న ధ్యాస సంబంధిత అధికారుల్లో లేకపోవడం బాధాకరం. యజమానులు చెప్పిందే చట్టంగా, వారు చేసేదే సంక్షేమంగా పరిస్థితులున్నా కార్మికశాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. అప్పుడప్పుడు తూతూ మంత్రంగా దాడులు చేస్తున్నా దోషులకు ఎలాంటి శిక్షలు పడడం లేదు. 14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ – ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాలని భారత రాజ్యాంగం లోని 24వ నిబంధన స్పష్టం చేస్తున్నా అది కాగితాలకే పరిమితమవడం శోచనీయం. పేదరికం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పసి పిల్లల బంగారు కలలు చెదిరి పోతున్నాయి. పాలబుగ్గల లేత వయసులో వారు కార్మికులుగా మారడం బాధాకరం. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పిల్లల చేత పని చేయించుకునే యాజమాన్యాలు తగిన వేతనాలు ఇవ్వడం లేదు. పిల్లలు పనిచేసే చోట తగిన రీతిలో భద్రతా సౌకర్యాలను కల్పించకపోవడం ఆక్షేపణీయం. ప్రాథమిక హక్కులను పేర్కొన్న రాజాంగంలోని 3వ ప్రకరణంలోని 15(8)వ అంశం బాలల కోసం ప్రత్యేక శాసనాలు చేసే అధికారం ప్రభుత్వానికి కలుగజేస్తున్నది. 28వ అధికరణం ప్రకారం బాలలను వ్యాపార వస్తువుగా మార్చడం, నిర్బంధ సేవలను చేయించు కోవడం అపరా ధంగానే పరిగణించాలి. 14 సంవత్సరాల లోపు పిల్లలను కర్మాగారాలలో, గనులలో, ఇతర ప్రమాదకరమైన పనులలో నియమించడాన్ని 24వ ఆర్టికల్ నిషేధించింది. 39(ఇ) ప్రకారం బాలలను వారి వయసుకు తగని, శక్తికి మించిన పనులలో నియమించ రాదు. పేదరికాన్ని సాకుగా చేసుకుని బాలలను పనుల్లో నియ మించడం నిషేధించాలని రాజ్యాంగం ఆదేశించింది. 1959 నవంబర్ 20న బాలల హక్కుల ప్రకటనను ఐరాస సర్వసభ్య సభ రూపొందించిన సందర్భంగా బాలల దినోత్సవాన్ని ప్రపంచ మంతటా జరుపుకోవాలని నిర్ణయించారు. 1989లో పిల్లల హక్కులపై నవంబర్ 14న ఓ బిల్లును ఐరాస ఆమోదించింది. ఈ బిల్లును ఆమోదిస్తూ 191 దేశాలు సంతకాలు పెట్టాయి కూడా. బాలల హక్కుల సంబంధిత కఠిన చట్టాలు ఎన్ని ఉన్నా చాలామంది పిల్లలు బాల కార్మికులు గానే మిగిలి పోతున్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న నిర్బంధ ప్రాథమిక విద్య ఈనాటికీ ఫలించని కలగానే మిగిలి పోతున్నది. ప్రపంచ బాలకార్మి కుల్లో మూడవ వంతు మంది మన దేశంలోనే ఉన్నారని ఒక అంచనా. దీంతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. 5 నుండి 15 సంవత్సరాలలోపు వయసు గల పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు పలు కార్యక్రమాలను చేపట్టారు. పాఠశాలలో నమోదు కాని, మధ్యలో మాని వేసిన, అర్హతగల పిల్లల సమగ్ర వివరాలను సేకరించి వారిని తిరిగి తరగతులకు పంపేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, ఆచరణాత్మక చర్యలను చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువుల పండగ పేరుతో 2002 ఆగస్టు 1 నుండి 10వరకూ, 2003 సంవ త్సరం నవంబర్ 24 నుండి 29వరకూ బడి బయట ఉన్న పిల్లలనందరినీ పాఠశాలలలో చేర్పించే బృహత్ కార్యక్రమాన్ని అమలు చేశారు. ఆ తర్వాత ఏటా ఆ కార్యక్ర మాన్ని అమలు చేస్తునే ఉన్నారు. అయినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదన్నది వాస్తవం. అధికార యంత్రాంగం చిత్తశు ద్ధితో కృషి చేస్తున్నట్లు చెబుతున్నా బాల కార్మికులు వివిధ పనుల్లో కొనసాగుతూనే ఉన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించ డానికి, నిర్బంధ ప్రాథ మిక విద్య అమలుకు మరింతగా చర్యలు చేపట్టవలసి ఉంది. ముందుగా వారి తల్లిదండ్రులకు చదువు పట్ల అవ గాహన కలిగించాలి. బాలకార్మికులకు వసతి సైతం కల్పించేలా ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేయాలి. నిరుపేద కుటుంబాల్లో ఆర్థిక సమస్యలను తొలగించేలా వారికి సంక్షేమ పథకాలను అమలు చేయాలి. పిల్లల సంపాదనపై ఆధార పడకుండా తల్లిదండ్రులకు సాధికారత కల్పించాలి.

# సంక్షోభాల్లో పిల్లలు బలవుతున్నారా!



యుద్ధాలు, సంక్షోభాల విష వలయంలో ప్రపంచ మానవాళి చిక్కుకొని సతమతం అవుతున్నది. యుద్ధాలతో అందమైన సహజ ప్రకృతి క్షణాల్లో శ్మశాన వాటికలుగా మారుతున్నాయి. యుద్ధాలు, సంక్షోభాలతో ప్రపంచ మానవాళి గాయపడడం, ప్రాణాలు కోల్పోవడం, ఆస్తి నష్టాలు, ఆర్థికంగా చితికి పోవడం, పర్యావరణ కాలుష్య కోరల్లో చిక్కుకొని పోవడం, అమాయక పిల్లలు సహితం ప్రాణాలు కోల్పోవడం లేదా గాయపడడం, పాఠశాలలు మూత పడడం, ఆరోగ్య సంరక్షణకు విఘాతం కలగం జరుగుతోంది. 2023లో ప్రపంచ నలుమూలల జరిగిన లాండ్‌మైన్స్, విస్ఫోట ఆయుధాలు పేలడంతో 11,649 మంది పిల్లలు మాత్రమే చనిపోవడం లేదా అంగవైకల్యాన్ని పొందడం జరిగింది. కాంగో, సొమాలియా, నైజీరియా లాంటి దేశాల్లో 8,655 మంది పిల్లలు సంక్షోభ వ్యవస్థలో వినియోగించబడడం, 4,356 మంది పిల్లలు బలవంతంగా అపహరించబడడం జరిగింది. అఫ్ఘానిస్థాన్, మియన్మార్, సూడాన్ లాంటి దేశాల సంక్షోభాల్లో 1,470 మంది పిల్లలు లౌంగిక వేధింపులకు గురి కావడం, 5,205 మంది మానవీయ సేవలకు దూరం కావడం జరిగింది. 2021 – 23 మధ్య వివిధ సంక్షోభాల్లో 1,650 పాఠశాలలు/ఆరోగ్య కేంద్రాలు ధ్వంసం కావడం జరిగి పిల్లలు చదువులకు దూరం కావడంతో పాటు అనారోగ్యాలను మోయడం జరిగింది. 1982లో లెబనాన్ – పాలస్తీనా యుద్ధంలో అమఆయక పిల్లలు ఆహుతి కావడాన్ని తీవ్రంగా భావించిన ఐరాస ప్రతి ఏట 04 జూన్‌న "దురాక్రమణకు గురైన అమాయక పిల్లల అంతర్జాతీయ దినం" లేదా "ఇంటర్నేషనల్ జే ఆఫ్ ఇన్నోసెంట్ చిల్డ్రన్ విక్టిమ్స్ ఆఫ్ అగ్రెషన్" పాటించాలని సభ్య దేశాలకు సూచించడం జరిగింది. యుద్ధాలు, సంక్షోభాలు జరిగినపుడు అమాయక పిల్లలు శారీరక, మానసిక, భావోద్వేగ దురలవాట్ల గుప్పిట్లో చిక్కుతున్నారు. తాజా వివరాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 536 మిలియన్ల పిల్లలు సంక్యోభ ప్రదేశాల్లో దుర్భర జీవితం గడపడం లేదా ప్రాణాలు కోల్పోయే అంచున నిలబడడం జరుగుతున్నది. దాదాపు 50 మిలియన్ల పిల్లలు ఇండ్లను కోల్పోయి శిబిరాల్లో గడుపుతుండడం, 200 మిలియన్ల పిల్లలు లౌంగిక హింకకు లోనవుతున్నారు. పాకిస్థాన్, ఈజిప్ట్, మొజాంబిక్, వియత్నామ్, అర్జెంటీనా, రష్యా, నైజీరియా, ఇండోనేషియా లాంటి దేశాల్లో పిల్లల భవిష్యత్తు అగమ్యగోచర దుస్థితికి చేరింది. దురాక్రమణకు గురైన అమాయక పిల్లల అంతర్జాతీయ దినం–2025 ఇతివృత్తంగా "శారీరక, మానసిక, భావోద్వేగ వేధింపుల బాదిత పిల్లల బాధను అర్థం చేసుకుందాం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. నేడు ఉక్రెయిన్ – రష్యా, ఇజ్రాయిల్ – పాలస్తీనా మధ్య భీకర పోరు జరుగుతోంది. 24 ఫిబ్రవరి 2022న ప్రారంభమైన ఉక్రెయిన్‌పై రష్యా దాడి ఏళ్ల తరబడి కొనసాగుతూ నేటికీ భీకరం స్థాయిలో కొనసాగుతున్నది. ఈ యుద్ధంలో రష్యాలో 2,23,000 మంది గాయపడడంతో పాటు అందులో 43,000 మంది ప్రాణాలు కోల్పోయారు. ఉక్రెయిన్ పక్షాన 1,31,000 గాయపడడంతో పాటు అందులో 17,500 మంది మరణించడం జరిగింది. ఈ యుద్ధంలో 2,520 మంది పిల్లలు గాయపడడంతో పాటు అందులో 669 మంది అమాయక పిల్లలు మరణించారు. దీనికి తోడుగా ఉక్రెయిన్‌లో 1,600 పాఠశాలలు, 786 వైద్య కేంద్రాలు ధ్వంసం అయ్యాయి. దాదాపు 44 శాతం మంది పిల్లలు చదువులకు దూరంగా, ఆకలి చావుల మధ్య తాత్కాలిక శరణార్థి శిబిరాల్లో కాలం గడుపుతున్నారు. గాజాపై ఇజ్రాయిల్ దాడుల్లో దాదాపు 50,000 మంది పిల్లలు గాయపడడం లేదా మరణించడం జరిగింది. నేడు ఉక్రెయిన్, పాలస్తీనాల్లో ప్రజలు, ముఖ్యంగా పిల్లలు చావు నోట్‌లో తలపెట్టి కాలం గడపడం చూస్తున్నాం. యుద్ధాల్లో మానవీయత మంట గలుస్తోంది. యుద్ధ ప్రదేశాలు, సంక్షోభ ప్రాంతాల్లో మానవ హక్కులు మంటగలవడంతో పాటు పిల్లల నిండు నూరేళ్ల జీవితాలు చిన్నతనంలోనే చితికి పోతున్నాయి. పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు ధ్వంసం కావడంతో పిల్లల చదువులకు విఘాతం కలగడం, ఆరోగ్య కేంద్రాలు కొరవడడంతో రోగాల పాలు కావడం జరుగుతోంది. ఈ ప్రదేశాల పిల్లలను కాపాడడం, విద్య అవకాశాలు కొనసాగించడం, మరణాలకు అడ్డుకట్ట వేయడం, అంగవైకల్యం పొందడాన్ని నిరోధించడం, లౌంగిక హింసకు దూరంగా తగు చర్యలు తీసుకోవడం, అపహరించడాన్ని నిరోధించడం లాంటి చర్యలను తీసుకోవాలి, లేత పిల్లల భవిష్యత్తుకు ఉజ్వల బాటలు వేయాలి.

# మేఘాపై నిషేధమా?

పేరుకు తగ్గట్టుగానే మేఘా అమెరికా గడ్డమీద ఘర్జించింది. ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని, అందుకు సహాయపడుతున్న అమెరికా విద్యాలయాల పరిశోధనలను ప్రశ్నించింది. కేవలం మాటలతోనే కాదు, రూపంతో కూడా పాలస్తీనాకు సంఘీభావంగా నిలిచింది. పాలస్తీనా అంతటా కమ్ముకున్న కారుమబ్బులను చీలుస్తూ మేఘా ఎం. వేమూరి మాటలు తూటాల్లా తాకాల్సిన వారికి తాకాయి. ఇప్పుడు ఆ ధిక్కార స్వరం ప్రపంచమంతటా ప్రతి ధ్వనిస్తోంది. ఆమె స్వరాన్ని ఆందులోని నిజాన్ని కోట్లాది నెటిజన్లు వింటూ, తమ మిత్రులకు చేరవేస్తున్నారు. పాలస్తీనాలో కోల్పోతున్న పసిపిల్లల ప్రాణాలు చూసినప్పుడు మానవతవాదులు ఎంతగా ఘోషించారో, మేఘా గొంతు విన్నప్పుడు అంతగా పులకించారు. పాలస్తీనా కోసం తన వ్యక్తిగత భవిష్యత్తును ఫణంగా పెట్టిన నవ యవ్వన విజ్ఞాన వేత్త, వీరవనిత మేఘా ఎం. వేమూరి. ఆమె మూలాలు మన తెలుగు గడ్డపై వున్నందుకు గర్విద్దాం, ఆమె ధైర్యానికి జేజేలు పలుకుదాం. 'మేము గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుని మా జీవితంలో ముందుకు సాగడానికి సిద్ధమవుతుంటే, గాజా లో విశ్వవిద్యాలయాలు లేకుండా పోయాయి' అని అమెరికా, పాలస్తీనా విద్యావ్యవస్థల ద్వంద్వ స్వభావాన్ని ఒక్క వాఖ్యంలో మేఘా ప్రపంచానికి చాటారు. క్రమంగా కోల్పోతున్న ప్రపంచ ఆధిపత్యాన్ని తిరిగి పొందడానికి అమెరికా అధ్యక్షుడు బరితెగిస్తూ విపరీత చర్యలు ప్రకటిస్తుంటే, అదే గడ్డపై నిలిచి అమెరికా విద్యాలయాల పరిశోధనలు ఇజ్రాయిల్ హింసోన్మాదానికి ఎలా సహకరిస్తున్నాయో బద్ధలు కొట్టినట్లు మాట్లాడడం చిన్న విషయం కాదు. 56 ఇంచుల ఛాతి వుందని చెప్పుకునే అతిపెద్ద పాలకులే ట్రంపు నోటికి ఎదురు మాట్లాడలేక మౌనంగా తలదాచుకుంటుంటే మదించిన గజాన్ని అంకుశంలా నియంత్రించడానికి మేఘా ప్రయత్నించింది. ఇది యువతలో పెరుగుతున్న సామ్రాజ్యవాద వ్యతిరేకత కు ఒక ప్రతిరూపం. తాను మాట్లాడేది ఏమిటో, ఆ తర్వాత ఏమి జరుగుతుందో, తన భవిష్యత్ ఎలాంటి ప్రమాదంలో పడుతుందో స్పష్టంగా తెలిసి మాట్లాడడం వెనుక ఆమెలో, ఆమెలాంటి అనేక మంది యువతలో, విద్యాలయాల్లో మెదలుతున్న ఆలోచనలకు ప్రతిబింబం. ప్రపంచానికి ప్రాజాస్వామ్యం, వాక్ స్వాతంత్ర్యం అంటూ నీతులు చెప్పే అమెరికా వాటిని ఎలా కాలరాస్తోందో మేఘా, ఆమె కుటుంబంపైన విధించిన నిషేధ చర్యలు మరోసారి బట్టబయలు చేశాయి. అమెరికాలో ప్రతిష్టాత్మకమైన మస్సాచ్ సెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటి)లో మే 29న గ్రాడ్యుయేషన్ వేడుక సందర్భంగా జరిగింది. ఈ విద్యాలయంలో సీటు రావడం, డిగ్రీ పూర్తి చేయడం ప్రపంచంలో చాలా కొద్దిమందికి దొరికే అరుదైన అవకాశం. మన తెలుగు సంతతికి చెందిన మేఘా కంప్యూటర్ సైన్స్, న్యూరోసైన్స్, లింగ్విస్టిక్స్ కోర్సులో డిగ్రీ పూర్తి చేసింది. ఆమె ఎంఐటిలో 2025 సంవత్సరానికి క్లాసు ప్రెసిడెంట్‌గా (మన యూనివర్సిటీల్లో ఛైర్మెన్ హోదా) వుంది. గ్రాడ్యుయేషన్ వేడుకల్లో క్లాసు ప్రెసిడెంట్‌గా మాట్లాడే అవకాశం ఆమెకు వచ్చింది. తన భావాలను వ్యక్తం చేయడానికి ఇది సరైన సందర్భంగా ఆమె భావించింది. ఇజ్రాయిల్ దురాక్రమణకు గురవుతున్న పాలస్తీనాకు మద్దతుగా సాంప్రదాయ ఎరుపురంగు కెఫియే కండువా ధరించి 'మనం డిగ్రీలు పూర్తి చేసి భవిష్యత్‌లోకి అడుగిడుతున్న ఈ సమయంలో, గాజాలో విద్యాలయాలే లేకుండా పోయాయని' అంది. 'పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడికి మన దేశమే (అమెరికా) కాదు, మన కళాశాల కూడా అలాంటి దాడిని ప్రోత్సహించడానికి సహాయపడుతుండడం సిగ్గుగా వుంది'. ఎంఐటిలో చేస్తున్న కీలక పరిశోధనలు ఇజ్రాయిల్ దళాలకు సహయపడుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ 'ఎంఐటి పరిశోధన సంబంధాలను కలిగివున్న ఏకైక విదేశీ సైన్యం ఇజ్రాయిల్' అని చెప్పింది. యువత మేధో విజ్ఞానం పాలస్తీనా వినాశానికి సహాయపడడాన్ని ఆమె ప్రశ్నించింది. 'పాలస్తీనాను భూమి నుండి తొలగించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని' ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని నిర్భీతిగా ప్రకటించింది. 'ఉద్దేశపూర్వకంగా కార్యక్రమ సమయాన్ని, నియమాలను మేఘా ఉల్లఘంచిందని' ఎంఐటి యాజమాన్యం ఆమెను, ఆమె తల్లిదండ్రులను క్యాంపస్ నుండి బహిష్కరించారు. ఆ వెంటనే మన దేశంలో లాగే అక్కడ కూడా మత, జాతి ఉన్మాద ముష్కరులు మేఘా, ఆమె కుటుంబం పైన సోషల్ మీడియాలో వికృత ట్రోలింగ్ చేశారు. మరోవైపు ప్రపంచంలోని అనేక దేశాల యువత, విద్యార్థులు ఆమెకు మద్దతుగా నిలుస్తున్నారు. మేఘా తెలివైన విద్యార్థిని. ప్రపంచ ప్రఖ్యాత ఎంఐటి విద్యార్థి నాయకురాలు. ఆమె తాత్కాలిక ఆవేశంతో మాట్లాడిన మాటలు కావు అవి. గత కొన్ని సంవత్సరాలుగా పాలస్తీనాలో జరుగుతున్న జాతి దురహంకారం గురించి తాను వింటున్న, చూస్తున్న ఘటనలకు మేధోవంతురాలి స్పందన అది. జార్జియాలోని అల్ఫారెట్టాలో పుట్టిపెరిగిన మేఘా ప్రాథమిక విద్య అక్కడే పూర్తి చేసింది. విద్యార్థి దశలోనే జోర్డాన్‌లోని హైస్కూల్ విద్యార్థుల కోసం న్యూరోసైన్స్ పాఠ్యాంశాల కరికులమ్ రూపొందించింది. 2021లో అమెరికాలో నేషనల్ మెరిట్ అవార్డు సాధించి ఎంఐటిలో స్థానం దక్కించుకుంది. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి క్లాసు ప్రెసిడెంట్‌గా ఎన్నికై చదువుతోపాటు సామాజికస్పృహలో ముందుంది. ప్రపంచాన్ని ముఖ్యంగా పాలస్తీనాలో జరుగుతున్న పరిణామాలను విజ్ఞతతో నిశితంగా పరిశీలించింది. భావాలను ధృఢపరుచుకుంది. సందర్భం వచ్చినప్పుడు స్పష్టంగా ప్రకటించింది. విద్యాలయాల్లో భిన్న దృక్పధాలు, ప్రశ్నించేతత్వం లేకుండా విజ్ఞానం వికసించదు. కళ్లెదురుగా జరుగుతున్న దుర్మార్గాలను, అన్యాయాలను, వాటి మూలాలను పరిశోధించడం, తమ అభిప్రాయాలను స్పష్టంగా ప్రకటించడం విద్యకు ఉండాల్సిన ప్రాథమిక లక్షణాలని మేఘా గుర్తించింది, ఆచరించింది. ఆ మాత్రపు ప్రశ్నను కూడా ప్రపంచంలోని అనేక దేశాధినేతలు, వారి అనుయాయులు సహించలేకపోవడం నేటి వ్యవస్థలో వున్న అతిపెద్ద బలహీనత. కొద్ది నెలల క్రితం అమెరికాలోని ప్రిన్‌టన్ యూనివర్సిటీలో పాలస్తీనాకు సంఘీభావంగా ప్రదర్శనలో పాల్గొన్న 110 మంది విద్యార్థులను అక్కడి పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో తమిళనాడుకు చెందిన అచింతన్ శివలింగన్ అనే అమ్మారు హసన్ సయ్యద్ అనే అబ్బాయి కూడా ఉన్నారు. సామ్రాజ్యవాదం ఇంతగా నిర్బంధాలకు పాల్పడుతుందంటే దానికి ప్రతిఘటన పెరుగుతుందని స్పష్టమవుతుంది. మేఘాకు అండగా మన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, కేంద్ర ప్రభుత్వంలో తమకున్న పలుకుబడిని ఉపయోగించి ఆమెపై విధించిన నిషేధాన్ని తొలగించేందుకు తోడ్పడాలి. మహిళల హక్కుల గురించి మాట్లాడే పవన్ కల్యాణ్ ఈ ఘటనపై తక్షణం మాట్లాడుతారని ఆశిద్దాం. రాష్ట్రంలోని విద్యార్థులు, అభ్యుదయ, ప్రజాతంత్రవాదులు స్పందించి మేఘా ఎం వేమూరికి అండగా నిలుద్దాం.

# సిపిఎం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి





**భువనగిరి,జూన్ 03( సూర్య ప్రతినిధి):** ఈ నెల 9,10,11 తేదీలలో యాదగిరిగుట్ట పట్టణంలో నిర్వహిస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతును జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య పిలుపునిచ్చారు. మంగళవారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం, నమాత్ పల్లి, నందనం, బస్వాపురం, హన్మాపురం గ్రామాలలో సిపిఎం పార్టీ జిల్లా క్లాసులను జయప్రదం కోరుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిణామాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు చేపట్టడానికి, భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం కోసం ఈ క్లాసులను నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా సాగు, తాగునీరు సమస్యల పరిష్కారం చేయడంలో, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి చేయడంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇప్పటికీ అనేక మార్కెట్ యార్డులలో వరి ధాన్యం కొనుగోలును ఆలస్యం చేస్తున్నారని, కొనుగోలు చేసిన ధాన్యానికి రైతుల ఖాతాలో డబ్బులు సక్రమంగా వేయడం లేదని వెంటనే విడుదల చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపడం లేదని వారు విమర్శించారు. ఈ నేపథ్యంలో ఈనెల 9,10,11 తేదీలలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్లాసులలో గ్రామ, మండల, జిల్లా నాయకత్వం పాల్గొని జయప్రదం చేయాలని అంజయ్య కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, అన్నంపట్ల కృష్ణ, మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్, మోటె ఎల్లయ్య, కొండపురం యాదగిరి, మద్దెపురం బాల్ నర్సింహ, బొల్లెపల్లి లీల, అనాజిపురం శాఖ కార్యదర్శులు ఏదునూరి వెంకటేష్, కడారి కృష్ణ, నమాత్ పల్లి శాఖ కార్యదర్శి జిట్టా అంజిరెడ్డి, బస్వాపురం శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్, నందనం శాఖ కార్యదర్శి కొల్లూరి సిద్దిరాజు పాల్గొన్నారు.

# వాగుపై వంతెన నిర్మాణ పనులకు కొలతల ప్రక్రియ





**సంస్థాన్ నారాయణపూర్, జూన్ 03( సూర్య ప్రతినిధి ):** యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపూర్ మండలం జనగాం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పక్కన ఉన్న వాగుపై వంతెన నిర్మాణానికి సంబంధించిన కొలతలు తీసే ప్రక్రియ ప్రారంభమైంది. మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం ఈరోజు ఈ వంతెనను పూర్తి చేయడానికి ఆర్ అండ్ బి అధికారి డిఈ ప్రయత్నాలు చేస్తున్నారు. జనగాం నుండి సంస్థాన్ నారాయణ్‌పూర్ వెళ్ళే దారిలో ఉన్న వాగును దాటాలంటే ప్రయాణికులకు చాలా ఇబ్బందిగా ఉంది.అదేవిధంగా వర్ష వచ్చింది అంటే వాగులో మురికి నీరు చేరి నీళ్లు నిలవడంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ప్రయాణికులకు నానా తిప్పలు తప్పవు.గ్రామంలోని నాయకుల విద్యార్థుల,ప్రయాణికుల విజ్ఞప్తి మెరకు మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ ఆదేశానుసారం ఆర్ అండ్ బి డిఈ గ్రామ నాయకులతో కలిసి వంతెన నిర్మాణ పనులకు కొలతలు తీసే ప్రక్రియ ప్రారంభించారు.రెవెన్యూ అధికారులతో మాట్లాడి పక్క కొలతలో త్వరలో వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఉంటుంది అని తెలిపారు.వాగుపై వంతెన నిర్మాణ పనులు ప్రారంభం పనులు మొదలు పెట్టడంతో గ్రామస్తులు విద్యార్థులు ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తూ మునుగోడు నియోజకవర్గ రాజగోపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి, మాజీ ఎంపీటీసీ సభ్యులు బెల్లంకొండ శంకరయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎండీ కాలేక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర లక్ష్మయ్య,మంచాల దశరథ,మాజీ వార్డు సభ్యులు మంచాల ఏసు తదితరులు పాల్గొన్నారు.

# మన కష్టం మనం చేసుకుంటూ
# ఆత్మగౌరవంతో జీవించేదే వ్యవసాయం

**వ్యవసాయానికి ప్రధాన వనరు నీరు, ఆ నీటిని తీసుకొచ్చే బాధ్యత నాది**

**కురిసిన ప్రతి వర్షపు చుక్కను ఒడిసి పట్టడానికి మొదటి దశలో 148 చెరువుల అభివృద్ధికి ఎస్టిమేషన్స్ పంపించాం**

**మరోవైపు శివన్న గూడెం రిజర్వాయర్కు నీటిని తీసుకొచ్చి అక్కడినుండి నారాయణపూర్, చౌటుప్పల్ మండలాలకు లిఫ్ట్ ద్వారా నీటిని తరలిస్తాం**

**వ్యవసాయంలో కొత్త విధానాలను అవలంబిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న యువ రైతులకు శుభాకాంక్షలు**

**మునుగోడులో ని యువ రైతుల శిక్షణ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



**మునుగోడు, జూన్ 03( సూర్య ప్రతినిధి):** మునుగోడు లోని రైతు వేదికలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న యువ రైతులకు పంటల సాగు మెలకువల పై ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ రైతుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి... మన కష్టం మనం చేసుకుంటూ ఆత్మగౌరవంతో జీవించేది వ్యవసాయమని, ఆధునిక పద్ధతులు అవలంబిస్తూ రైతులు ఎక్కువ రాబడిని పొందాలని ఆకాంక్షించారు... వ్యవసాయానికి ప్రధాన వనరు నీరెనని... ఆ నీటిని తీసుకొచ్చే బాధ్యత నాది అన్నారు... మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించే విధంగా యజ్ఞం చేస్తున్నామని... ఒకవైపు శివన్న గూడెం రిజర్వాయర్ కి నీటిని తీసుకురావడానికి ప్రయత్నం చేస్తూనే... మరోవైపు చిన్న నీటి వనరుల ద్వారా భూగర్భ జలాలు పెంచే విధంగా మొదటి దశగా 148 చెరువులను అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు.... ఉద్యానవన శాఖ రైతులు కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు... అనంతరం ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేస్తూ ఎక్కువ దిగుబడిని సాధిస్తున్న యువ రైతులను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సమావేశంలో ఆధునిక పద్ధతులను అనుసరిస్తూ సాగు చేస్తూ ఎక్కువ దిగుబడిని, అధిక రాబడిని పొందుతున్న యువ రైతుల విజయ గాధలను ఇతర రైతులకు పరిచయం చేస్తూ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు... ఆధునిక పద్ధతుల ద్వారా ఉద్యానవన శాఖ సలహాలు సూచనలతో వ్యవసాయం చేస్తే అధిక రాబడి పొందవచ్చని ఈ సమావేశం ద్వారా రైతులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అనంతరెడ్డి, మునుగోడు నియోజకవర్గ ఉద్యానవన శాఖ అధికారి విద్యాసాగర్, నియోజకవర్గంలోని యువ రైతులు పాల్గొన్నారు....

## భూభారతి చట్టయి-రైతుల చుట్టం

**భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి.**

**డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ**



**సంస్థాన్ నారాయణపూర్, జూన్ 03( సూర్య ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం నేటి నుండి 20 తారీకు వరకు 18 రోజులపాటు రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహిస్తున్నారు. గుడిమల్కాపురం గ్రామంలో భూభారతి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షులు మందుగల బాలకృష్ణ మాట్లాడుతూ ధరణి పోర్టర్ లో పరిష్కారం కానీ సమస్యలను రెవిన్యూ సదస్సులలో రైతులు దరఖాస్తు పెట్టుకోవాలని సమస్యలను గుర్తించి అధికారులు పరిష్కారము చేసే విధంగా కృషి జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా సాదా బైనామా కు పరిష్కారం చూపుతున్నారని భూ యజమానులు వీటిని సద్వినియోగపరుచుకోవాలని కోరనైనది. ధరణి స్థాన%శీ% లో కొత్త భూమి హక్కుల రికార్డు . హక్కుల రికార్డులలో తప్పుల తప్పుల సవరణ అవకాశము తెలంగాణ ప్రభుత్వం కల్పించడం జరిగిందని ఇట్టి కార్యక్రమాన్ని యావత్ తెలంగాణ రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కరెంటోత్ శ్రీనివాస్ నాయక్ , డిసిసి కార్యదర్శి ముద్దంగుల నరసింహ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మన్నె నర్సింహారెడ్డి, మన్నె శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి సుగుణమ్మ, మండల సెక్రెటరీ కురుమిద్ద గోపాల్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఉడుగు సందీప్ గౌడ్, సయ్యద్ సాహెబ్,పల్లె నాగరాజు,ఏనుగు రఘుపతి రెడ్డి,చిలువేరు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ కి స్వచ్ఛందంగా అసైన్డ్ పట్టా భూమిని ఇచ్చిన రైతును సన్మానించి ప్రత్యేకంగా అభినందించిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**మునుగోడు, జూన్ 03( సూర్య ప్రతినిధి):** మునుగోడు నియోజక వర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మునుగోడు లోనే నిర్మించాలనే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సంకల్పానికి ఒక్కొక్క అడుగు తోడవుతుంది... సర్వే నెంబర్ 78లో నిర్మించ తలపెట్టిన ఈ పాఠశాలకు రైతులు స్వచ్ఛందంగా తమ అసైన్డ్ పట్టా భూములను ఇవ్వడానికి ముందుకు వస్తున్నారు.... మునుగోడు పట్టణానికి చెందిన మేడి ముత్తయ్య తమకున్న మూడు ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి ఇవ్వడంతో... మునుగోడు లోని క్యాంపు కార్యాలయానికి మేడి ముత్తయ్యను పిలిపించుకుని సన్మానించి, ప్రత్యేక అభినందనలు తెలిపిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.

## త్వరలో రాచకొండ అభివృద్ధికి రాష్ట్ర మంత్రి జూపల్లి భేటీ

**రాచకొండ రాచప్ప కమిటీకి వెల్లడించిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**




**సంస్థాన్ నారాయణపూర్,జూన్ 03(సూర్య ప్రతినిధి):** రాచకొండ పర్యాటక అభివృద్ధికి రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు భేటీ కానున్నారని రాచకొండ రాచప్ప సమితి సభ్యులకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెల్లడించారు.రాచకొండ సభ్యులు రాచకొండ అభివృద్ధిపై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాసేపు చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాచకొండ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడానికి తనవంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాచకొండ అభివృద్ధి పట్ల సానుకూలంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాచకొండ రాచప్ప సమితి అధ్యక్షులు బద్దుల కృష్ణ కుమార్ యాదవ్, ప్రధాన సలహాదారుడు కడారు అంజిరెడ్డి, పుట్టపాక మాజీ సర్పంచ్ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మణికొండలో ఘనంగా మాజీమంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని మణికొండ మున్సిపాలిటీ భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు సీతారాం దూళిపాల అన్నారు. మంగళవారం మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన పురస్కరించుకోని బట్టర్ ప్లే సర్కిల్ కూడలిలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీతారాం దూళిపాల మాట్లాడుతూ.. రాష్ట్ర సాధనలో కేసీఆర్ తో పాటు హరీష్ రావు చేసిన కృషి మరువలేనిదని అన్నారు. పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తూనే ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నారని అన్నారు. నేటి పార్టీ నాయకులు కార్యకర్తలకు ఆదర్శనీయమని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల ధనరాజ్, ప్రధాన కార్యదర్శి గుట్ట మీది నరేందర్,బొమ్మ ఉపేంద్ర నాథ్ రెడ్డి, అందే లక్ష్మణరావు,షేక్ ఆరిఫ్, మహమ్మద్ అరీఫ్, సంఘం శ్రీకాంత్, సుమనలిని, బొడ్డు శ్రీధర్, పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీ వ్యక్తికి తీవ్ర గాయాలు



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** రోడ్డు దాటుతున్న వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో స్థానికులు గుర్తించి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మెహదీపట్నం నుంచి అరాంఘర్ వెళ్లే దారిలో పిల్లర్ నెంబర్ 250 హెచ్ఎఫ్ ఫంక్షన్ హాల్ సమీపంలో రోడ్డు దాటుతున్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గాయాలకు గురైన వ్యక్తిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మణికొండలో భారత్ వీర్ వ్యాయాంశాల పనులను పరిశీలించిన మాజీ కౌన్సిలర్ పురుషోత్తం



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు భారత్ వీర్ వ్యాయాంశాల ను సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామని మాజీ కౌన్సిలర్ పురుషోత్తం అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో నిర్మాణంలో ఉన్న వ్యాయాంశాలను ఆయన అధికారులతో కలిసి పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవన నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేలా చర్యలు చేపడతామని అన్నారు. ఈ మేరకు కాంట్రాక్టర్కు తగు సూచనలు చేశామని అన్నారు. రూ.రెండు కోట్లు వెచ్చించి నిర్మించడం జరుగుతుందని, పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ మేరకు కృషి చేయాలని కాంట్రాక్టర్ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్, కార్యనిర్వహణ అధ్యక్షులు కిరణ్, తదితరులు పాల్గొన్నారు.......

## రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి గిన్నీస్ వరల్డ్ రికార్డ్‌లో స్థానం సంపాదించడం సంతోషంగా ఉంది

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి సంగీతంలో ప్రావీణ్యం సంపాదించి ఏకంగా గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించుకోవడం గొప్ప విషయం అని రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. సంగీతంలో తమకున్న ఇష్టంతో ప్రపంచ దేశాలకు తమ ప్రావిణ్యాన్ని చాటి గిన్నిస్ వరల్డ్ రికార్డులు స్థానం సంపాదించుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ అరుణోదయ నగర్ కాలనీకి చెందిన దాసరి సురేష్ జానీ, అతని కుమార్తె దాసరి రియా రోస్లిన్ (స్టెఫీ) వయస్సు 8 సంవత్సరాలు. వీరికి సంగీతంపై ఉన్న మక్కువతో, హాలెల్ మ్యూజిక్ స్కూల్ డైరెక్టర్ అగస్టిన్ దండింగి ప్రోత్సాహంతో సంగీతం నేర్చుకున్నారు. అగస్టిన్ దండింగి మార్గదర్శకత్వంలో, వారు గానం, కీబోర్డ్ వాయిద్యాలలో ప్రావీణ్యం పొందారు. ఓ సంగీత కార్యక్రమంలో 18 దేశాల నుండి విద్యార్థులు ఆన్‌లైన్‌లో కీబోర్డ్ మెలోడీలను వాయించారు. 1046 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సురేష్, రియా ఈ కార్యక్రమంలో పాల్గొని స్వతంత్రంగా తమ అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అధికారి రిచర్డ్ స్టెన్నింగ్ దీనిని గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌గా గుర్తించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సురేష్ బాబు రియాలను అభినందించారు. వారి కృషి పట్టుదలే ఈ విజయానికి తోడ్పడిందన్నారు. తండ్రి, కుమార్తె గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించినందుకు కుటుంబ సభ్యులు, బంధువులు, నివాసితుల నుండి అభినందనలు తెలిపారు. సురేష్ ప్రస్తుతం ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీలో సీనియర్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. రియా హైదరాబాద్‌లోని డాన్ బాస్కో స్కూల్‌లో 4వ తరగతి చదువుతోంది. సంగీతంపై వారి ఉమ్మడి ఆసక్తితో, ఇద్దరూ హాలెల్ మ్యూజిక్ స్కూల్ సంగీత శిక్షణా కార్యక్రమంలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సురేష్ బాబు, రియా రోస్లిన్ లను వారి అద్భుతమైన విజయాన్ని అభినందిస్తూ సత్కరించారు. ఈ విజయగాథను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చినందుకు ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఆఫ్ బిజెఎంసి కమిటీ సభ్యులు వినయ్ రెడ్డి, నరేంద్ర బాబు, ప్రసాద్ రెడ్డి, విజయ్ పద్మనాభన్ లకు ధన్యవాదాలు తెలిపారు.

# జర్నలిస్ట సమస్యలపై సమరశీల పోరాటాలు
# అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి






**చిన్నా, పెద్ద తేడాలేకుండా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలి**

**ఇబ్రహీంపట్నం డివిజన్ టీడబ్ల్యుజేఎఫ్ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు**

**తుర్కయంజాల్, జూన్ 3, సూర్య:** తెలంగాణ రాష్ట్రంలో గడిచిన ఏడాదిన్నర కాలంగా జర్నలిస్టులు అనేకరకాల సమస్యలతో సతమతమవుతున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యుజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సమరాశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. టిడబ్ల్యూజేఎఫ్ ఇబ్రహీంపట్నం డివిజన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య జిల్లాలో సుదీర్ఘ కాలంగా పెండింగ్ లోనే కొనసాగుతోందని, కొన్ని ప్రాంతాల్లో ఇండ్ల స్థలాలు ఇచ్చినా జిల్లా వ్యాప్తంగా ఇవ్వాల్సి ఉందన్నారు. జర్నలిస్టులో ఇళ్ల స్థలాలతో పాటు ఇతరేతర ప్రధాన సమస్యలన్నింటి పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో జర్నలిస్టులు ఎక్కడికక్కడ ఆందోళన కార్యక్రమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ కాలపరిమితి విషయంతో పాటు విధివిధానాల రూపకల్పనలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. చిన్న పెద్ద పత్రికలను తేడా లేకుండా జర్నలిస్టులందరికీ అక్రిడియేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. హెల్త్ కార్డులను అందజేయాలని తెలిపారు. జర్నలిస్టు కుటుంబాల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు రాయితీని వర్తింపజేయాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్ కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగిందని, పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి జర్నలిస్టులందరికీ ఫీజు రాయితీ లెటర్లు అందజేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి జిల్లా విద్యాధికారికి లేఖ రాశారని గుర్తు చేశారు. ప్రతి ఒక్క జర్నలిస్టు పాఠశాల ప్రారంభం కాగానే జిల్లా విద్యాధికారిని కలిసి లేటరు తీసుకునే ప్రయత్నం చేయాలని, ఒకవేళ్ళ జిల్లా విద్యాధికారి లేటర్ ఇవ్వకపోతే తమ దృష్టికి తేవాలన్నారు. తామంతా జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు అందుబాటులో ఉంటామని ప్రతి జర్నలిస్టుకు తమ పిల్లల చదువుల ఫీజు రాయితీ లీటర్లు ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. జర్నలిస్టు సంక్షేమమే కేంద్రంగా ప్రస్తుత అకాడమీ పెద్దలు పనిచేయాలని కోరారు.

**నూతన కమిటీ ఎన్నిక**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఇబ్రహీంపట్నం డివి జన్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా సిలివేరు యాదగిరి,పల్నాటి జగన్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పంది శ్రీను, జుబ్బూరి కుమార్, గుండె మోని శివకుమార్, సహాయ కార్యదర్శులుగా ఎర్ర లింగం, నలపరాజు సైదులు, కోశాధికారిగా ఆలంపల్లి రవీందర్, ప్రచార కమిటీ సభ్యులుగా కందుకూరి నగేష్ ఎన్నికయ్యారు. త్వరలో జరుగుతున్న జిల్లా కమిటీకి ఇబ్రహీంపట్నం ప్రాంతం నుంచి పంది వెంకటేష్ పంది క్రాంతి కుమార్, దుబ్బాక యాదగిరి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా జోగు శ్రీనివాసులు ఇబ్రహీంపట్నం డివిజన్ కమిటీ ప్రతిపాదించింది. ఈ సమావేశంలో ఫెడరేషన్ సీనియర్ నాయకులు చిలువేరు సురేష్, శ్రీశైలం ఉన్నారు.

## మైలార్ దేవ్ పల్లి డివిజన్లో సమస్యల పరిష్కారానికి చొరవ

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**





**గండిపేట్, : సూర్య ప్రతినిధి** డివిజన్లో అభివృద్ధి పనులపై వేగం పెంచి సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ మేరకు జలమండలి జనరల్ మేనేజర్ సాయి లక్ష్మిని కలిసి మంజూరు ప్రతిపాదిత పత్రాలను అందజేశారు. అనంతరం తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్లో అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యతను ఇస్తూనే పనులను వేగంగా పూర్తయ్యేలా చూస్తున్నామని అన్నారు. పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తిచేస్తే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని అన్నారు. ఈ మేరకు చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మంద్ర కొమరయ్య, డీజీఎం రేణుక, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు

**రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్**




**గండిపేట్, : సూర్య ప్రతినిధి** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో రానున్న వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని వరద సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమీక్ష సమావేశంలో వర్షాకాలంలో అనుసరించాల్సిన వ్యూహాలు అందుబాటులో ఉండవలసిన సిబ్బంది చేపట్టాల్సిన కార్యాచరణ అభివృద్ధి పనులపై ప్రధానంగా చర్చించారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ.. స్థానికంగా వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ముందస్తు ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఈ మేరకు అధికారులను సమన్వయం చేసుకొని పని చేస్తామని వివరించారు. సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించామని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో వ్యర్థాలను తొలగించిన అధికారులు







**గండిపేట్,: సూర్య ప్రతినిధి** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ తెలిపారు. మంగళవారం సర్కిల్ పరిధిలోని ఫోర్ట్ వ్యూ కాలనీ, వీరానగర్, ఫిరంగినాల, చింతల్ మెట్ ప్రాంతాల్లో డ్రైనేజీలలో పేరుకుపోయిన మురికి వ్యర్థాలను తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. మేరకు డిప్యూటీ కమిషనర్ తొలగింపు ప్రక్రియ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో ఈ మురికివేర్థాల ద్వారా డ్రైనేజీ నీరు నిండిపోయి రోడ్లపైకి వచ్చే అవకాశం ఉందన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా ఈ వ్యర్థాలను తొలగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు భద్రు, సత్యనారాయణ, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యల పరిష్కారం కోసమే భూభారతి సదస్సులు






**గుండాల, జూన్ 03( సూర్య ప్రతినిధి ):** యాదాద్రి భువనగిరి జిల్లా: రైతుల సమస్యలు పరిష్కారం కోసమే భూభారతి సదస్సు నిర్వహిస్తున్నామని తాసిల్దార్ ఎస్ హరికృష్ణ అన్నారు మంగళవారం బ్రాహ్మణపల్లి వంగాల గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడుతూ భూభారతి సదస్సులో దరఖాస్తు చేసుకున్న వారి సమస్యల కోసమే విచారణ జరిపి తగు న్యాయం చేస్తామని అన్నారు. ప్రజల వద్దకే రెవెన్యూ సేవలు కార్యక్రమానికి మంచి స్పందన ఉందని రైతులు తమ సమస్యలను తెలియజేస్తున్నారని మేము ఇచ్చే దరఖాస్తు ఫారం నింపి మీ దగ్గర ఉన్న దానికి సంబంధించిన పూర్తి సమాచారం తెలిపినట్లైతే పూర్తి విచారణ జరిపి రైతులకు న్యాయం చేస్తామని అన్నారు ముఖ్యంగా చనిపోయిన వారి స్థిర చరస్తులు కలిగి ఉన్న రైతులు సర్వేనెంబర్ ప్రకారంగా ఎలాంటి మార్పులు చేర్పులు ఉన్న చేసుకోవాలన్నారు పెండింగ్ లో ఇతర సమస్యలు ఏవి ఉన్నా కూడా ఈ సదస్సులో దరఖాస్తు చేసుకున్నట్లయితే విచారణ జరిపి పరిష్కరిస్తామని అన్నారు ఇందులో భాగంగా బ్రాహ్మణపల్లి గ్రామంలో నుండి 106 దరఖాస్తులు రాగ వంగాల గ్రామంలో నుండి 31 దరఖాస్తులు వచ్చినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నీలిమ, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆర్ఐ అనసూర్య, కృష్ణ నాగార్జున, ఎల్లయ్య,యాదగిరి,మాధవి, ఉమా,వెంకన్న,యాకుబ్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలి

## –డీఈఓ, డి ఐ ఈ ఓ అధికారులకు టియుడబ్ల్యూజే (ఐజేయు)వినతి

**వనపర్తి సూర్య ప్రతినిధి :** వనపర్తి జిల్లా జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్య సంస్థలలో ఉచిత విద్యను అందించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే(ఐజేయు) ఆధ్వర్యంలో మంగళవారం డీఈఓ, డిఐఈఓ లను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ రావు, సీనియర్ పాత్రికేయులు ఊషన్న లు మాట్లాడుతూ జర్నలిస్టుల పిల్లలకు ప్రతి ఏడాది అందించే విధంగా ఈ ఏడాది కూడా ఉచిత విద్యను అందించే విధంగా ప్రైవేట్ పాఠశాలలకు సర్క్యులర్ జారీ చేయాలని కోరారు. అనంతరం జిల్లా ఇంటర్మీడియట్ అధికారిని కలిసి జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో ఉచిత విద్యతోపాటు రాయితీతో కూడిన విద్యను అందించే విధంగా సర్క్యులర్ జారీ చేయాలని కోరారు. అనంతరం ప్రైవేట్ జూనియర్ కళాశాల అసోసియేషన్ అధ్యక్షుడు అంబటి వినోద్ కుమార్ ను కలిసి ప్రవేట్ జూనియర్ కళాశాలలో జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ ఇచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు మన తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ బి.రాజు, వార్త స్టాఫ్ రిపోర్టర్ విజయ్, ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ టి అరుణ్ రాజ్, ఎన్టీవీ అంజి,99 టివి వే టు న్యూస్ నరసింహ రాజ్, బిగ్ టీవీ అరుణ్,మనం డివిజన్ రిపోర్టర్ దాచ హరీష్,ఉర్దూ రిపోర్టర్ కమల్,6టివి ముక్తర్,ఎన్ ఎం టివి జియా,మన తెలంగాణ రిపోర్టర్ ,సురేష్, ఫోటో గ్రాఫర్ మహేష్ సింగ్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.




# మున్సిపల్ చట్టాలకు తూట్లు పొడుస్తున్న అధికారులు

**మున్సిపల్ చట్టం ప్రకారం వనపర్తి జిల్లాలో విలీన గ్రామాలకు 40 శాతం నిధుల కేటాయింపు తో న్యాయం చేయాలి**

**కలెక్టర్ , ఎమ్మెల్యే కు అఖిలపక్ష ఐక్యవేదిక విన్నపం.**

**వనపర్తి సూర్య ప్రతినిధి :** విలీన గ్రామమైన రాజనగరం అమ్మ చెరువు కట్టను పరిశీలించిన అఖిలపక్ష ఐక్యవేదిక. గత ప్రభుత్వంలో చేపట్టిన చెరువుల పునరుద్ధీకరణ పనులు ఇంకా పూర్తి కాలేదని, కట్ట పైనుండి వెళ్లే దారిలో బ్రిడ్జి కావాల్సి ఉందని దాని వల్ల ప్రజలకు ఇబ్బందిగా ఉందని, దానిని వెంటనే పూర్తి చేయాలని, కట్ట పై వెలిసిన టవర్ లైట్లు వెలగడం లేదని, మున్సిపాలిటీ ఇంజనీరింగ్ సెక్షన్ పట్టించుకోవడంలేదని, పూర్తిగా ఫెయిల్ అయిందని, మున్సిపాలిటీ వారు ఆ కట్టపై ఎలాంటి శానిటేషన్ పనులు చేయడం లేదని, మురికి తుమ్మ చెట్లు వెలిసి రాత్రిపూట వెళ్లే ప్రయాణికులకు అలా ఆటంకం కలిగిస్తున్నాయని పాములు తిరుగుతున్న సమయంలో ప్రజలు ప్రయాణిస్తుంటారని వారికి ప్రమాదం ఏర్పడుతుందని తెలిపారు. వెంటనే లైట్లను రిపేర్ చేసి వెలిగించాలని, మురికి తుమ్మ చెట్టును కొట్టేసి శానిటేషన్ చేయాలని, ఊరికి దూరంగా ఉన్న 12వ వార్డు రాజనగరాన్ని మున్సిపాలిటీ పూర్తిస్థాయిలో పట్టించుకోవడం లేదు కనుక కమిషనర్ కి కలెక్టర్ ఆదేశాలు ఇవ్వాలని, అలాగే విలీన గ్రామాలైన మర్రికుంట, శ్రీనివాసపురం, నాగవరం, రాజనగరం, జంగమయ్య పల్లి వార్డులను అభివృద్ధి చేయాలని ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ తో పాటు పట్టణ అధ్యక్షుడు రామస్వామి, వెంకటేశ్వర్లు, కొత్త గొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్,కురుమూర్తి,శివకుమార్, గుంట్ల వెంకటేష్, రాజు,కృష్ణయ్య, శ్రీనివాసులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# మత సామరస్యానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి

## –అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్

**ఖమ్మం (సూర్య ప్రతినిధి)** బక్రీద్ పండుగ పర్వదినాలను శాంతియుత వాతావరణంలో కులమతాలకు అతీతంగా పరస్పరం మతాలను గౌరవించుకుంటూ..ప్రశాంత వాతావరణం లో పండుగ జరుపుకోవాలని అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు సూచించారు. బక్రీద్ పండుగ సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నగరంలోన సీక్వెల్ ఫంక్షన్ హాల్ లో పీస్ కమిటీ సభ్యులతో మంగళవారం శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన జిల్లాలో ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగాలని విజ్ఞప్తి చేశారు. చట్టాన్ని అందరూ గౌరవిస్తూ.. సంప్రదాయలను పాటించాలని అన్నారు. త్యాగానికి ప్రతీకగా ముస్లిం సోదరులు జరుపుకొనే బక్రీద్ పర్వదినం కోసం పోలీస్ అధికారులు అన్ని భద్రత ఏర్పాట్లు పూర్తి చేశారని, వివిధ శాఖలతో సమన్వయం చేసుకుని ఎలాంటి అవాంఛనీయ ఘనటలు, అసౌకర్యం కలగకుండా ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రజలు శాంతియుతంగా, సంతోషంగా బక్రీద్ పండుగ జరుపుకోవాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులతో సహకరించాలని తెలిపారు. ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొనే సామూహిక కార్యక్రమాల సమయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని ఇప్పటికే పోలీస్ అధికారులకు సూచించామని తెలిపారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో పశువుల అక్రమ రవాణా నివారించడానికి 7 ప్రత్యేక చెక్ పోస్టులు మరియు హోల్డింగ్ పాయింట్స్ లు ఏర్పాటు చేసిన్నట్లు తెలిపారు. పాడి ఆవులను, లేగా దూడలను క్రయవిక్రయాలు జరపరాదని పేర్కొన్నారు. ప్రధానంగా నిబంధనలు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, పోలీస్ అధికారులు నిరంతరం అందుబాటులో వుంటారని, చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకొనిరావద్దని అన్నారు. ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, రోడ్ల మీద ట్రాఫిక్ జామ్ లు ఏర్పడకుండా, ఇతర సాధారణ ప్రజలు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మత సామరస్యానికి భంగం కలిగించే విధంగా ఎవరైనా రెచ్చగొట్టే ప్రసంగాలు చేసిన, సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా వివిధ మత పెద్దలు తమ అభిప్రాయాలను వెల్లడించి పోలీసు తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్త చర్యకు తమవంతు సహకాహారం అందజేస్తామని అన్నారు. సమావేశంలో ఏసీపీ రమణమూర్తి, సిఐలు కరుణకర్, బాలకృష్ణ, మోహన్ బాబు, భానుప్రకాశ్ పాల్గొన్నారు.



### విత్తన పంపిణీ కార్యక్రమం

**సూర్య ప్రతినిధి మర్రిగూడ** మర్రిగూడ మండలంలో జూన్ 3 రాజేంద్రనగర్ విశ్వవిద్యాలయం నుండి ప్రొఫెసర్ మర్రిగూడ మండలంలో రైతులకు వినూత్న వంగడా లు సన్న రప్పకు వంగడాలు పప్పు దినుసులు పంట మార్పిడి తదితర విషయాలు రైతులకు అవగాహన నిర్వహించారు ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ విశ్వవిద్యాల నుండి ప్రొఫెసర్ మరియు మునుగోడు డివిజన్ అధికారి ఏ డి ఏ బి వేణుగోపాల్ ఏవో సాహస గ్రామాల ఏఈవోలు విజయ్ కుమార్ గ్రామాలకు సంబంధించిన రైతులు ప్రతి గ్రామానికి ముగ్గురు చొప్పున పాడి విత్తనాలు 10 కేజీల సన్నరాకపు వంగడాలను కంప సాగర్ నుండి తీసుకువచ్చి రైతులు పండించే పంటను వారే స్వయంగా విత్తన శుద్ధి చేసుకోవాలని శాస్త్రవేత్తలు సూచించారు మూడు కేజీల పెసర్ల పంపిణీ 14 గ్రామపంచాయతీ ప్రతి గ్రామానికి ముగ్గురు ఆదర్శంగా తీసుకొని పంపిణీ చేయడం జరిగింది వారు మేలురకప్పు విత్తనాలను ఎంపిక చేసి గ్రామంలో మిగతా రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాలని ఏడిఏ సూచించారు రైతు వేదికలో మండలానికి సంబంధించిన రైతులు భారీ ఎత్తున పాల్గొని రైతులు సలహాలు శాస్త్రవేత్తలకు సూచించారు శాస్త్రవేత్తలు అభిప్రాయాలు రైతులు వినూతనంగా విన్నారు రైతుల అభిప్రాయాలు ఎప్పటికప్పుడు మారుతున్న కాలాన్ని బట్టి కొత్త వంగడాలను అభివృద్ధిపరిచి అధిక దిగుబడులు పొందాలని సూచించారు



### భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు అమరజీవి కామ్రేడ్ పగిళ్ల రామ్ రెడ్డి 8వ వర్ధంతి

**చౌటుప్పల్, జూన్ 03( సూర్య ప్రతినిధి):** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు అమరజీవి కామ్రేడ్ పగిళ్ల రామ్ రెడ్డి 8వ వర్ధంతి కార్యక్రమం సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతల సుదర్శన్ అధ్యక్షతన రామ్ రెడ్డి చిన్న కొండూరు గ్రామానికి పార్టీకి ఎనలేని కృషి చేశారు.వారు పేద మధ్యతరగతి కుటుంబంలో పుట్టి ఎర్రజెండాకు అండగా ఉంటూ గ్రామాన్ని అనేక అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొంటూ సర్పంచి, ఎంపీటీసీగా గ్రామానికి మరుపురాని అభివృద్ధి కార్యక్రమాలు చేశారు.పార్టీకి అండగా నిలిచారు. పార్టీ సీనియర్ నాయకులు చెరుకు అరవయ్య పతక ఆవిష్కరణ చేశారు.పార్టీ మండల కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్,చెరుకు లక్ష్మమ్మ స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎలక రాజు యాదగిరి,చింతపల్లి నరసింహారెడ్డి,ఎస్.కె ఇబ్రహీం, మాంద్రకోటయ్య, చెక్క శ్రీను, తెగుళ్ల రమేష్,గడగోట్టి జంగయ్య, చీమకండ్ల శ్రీరాములు, చెక్క బిక్షం, చెక్క పాపయ్య, బక్క బొందయ్య, చింతల మల్లేష్,ఎస్ కే షబ్బీర్, పగడాల యాదయ్య, బోయిని పర్వతాలు, పగిళ్ల రామ్ రెడ్డి కుటుంబ సభ్యులు పగిళ్ల శ్రీనివాసరెడ్డి, పగిళ్ల మంజుల, పగిళ్ల సత్తమ్మ,ఎ సుధాకర్,ఎ బాలు, ఏ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



### జర్నలిస్ట్ రవీందర్ రెడ్డిని పరామర్శించిన టీజేయూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా



**ఆత్మకూరు, జూన్ 03( సూర్య ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన టీజేయూ మండల గౌరవ అధ్యక్షులు , జర్నలిస్ట్ నోముల రవీందర్ రెడ్డి తండ్రి నోముల సీత రామ్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మంగళవారం రోజు జర్నలిస్ట్ నోముల రవీందర్ రెడ్డి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు,ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్ , రాష్ట్ర నాయకులు సుక్క అశోక్, టీజేయూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### అత్తాపూర్ ప్రభుత్వ పాఠశాలకు పూర్వ విద్యార్థుల విరాళం



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** తాము చదువుకున్న పాఠశాలకు తమ వంతుగా అభివృద్ధికి సహకరించడం ఎంతో సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ పాఠశాలకు చెందిన 2000–2001 పూర్వ విద్యార్థుల విరాళాలు అందించారు వీరితోపాటు 2003– 04 విద్యా సంవత్సరానికి చెందిన విద్యార్థులు సైతం తమ వంతుగా విరాళాన్ని అందించారు మొత్తంగా 16 వేలను విరాళంగా ప్రకటించారు. సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులు రూ.10 వేల రూపాయలు విరాళంగా జిల్లా పరిషత్ ఉన్నత అత్తాపూర్ పాఠశాలకు, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస సాగర్ రూ.11 వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధిని చూసి మేము ఆకర్షితులమై మాకు తోచినంత విరాళమందజేయుచున్నామనీ విద్యార్థులు తెలియజేశారు. 2003– 04 విద్యాసంవత్సరానికి సంబంధించిన పూర్వ విద్యార్థి హరిదాసు అడ్వకేట్ తనవంతుగా రూ.5 వేలు అందజేసినట్లు, వారికి పాఠశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీలత, పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాస్, సాగర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి, బాలమని, శ్రీశైలం, శ్రీకాంత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఎంజిజిటి విద్యార్థులకు బంగారు పథకాలు అందించిన గవర్నర్




**గండిపేట్, : సూర్య ప్రతినిధి** మాత్మ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నుంచి చదువుతూ బంగారు పథకాలను గవర్నర్ చేతులమీదుగా అందుకోవడం సంతోషంగా ఉందని విజేతలు తెలిపారు. 2020–2024 బ్యాచ్‌కు చెందిన ఐదుగురు మహాత్మా గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంజిఐటి) విద్యార్థులు మంగళవారం జెఎన్‌టియుహెచ్ లో జరిగిన స్నాతకోత్సవ వేడుకలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేతులమీదుగా ఐదు బంగారు పతకాలను తీసుకున్నారు. బిటెక్ సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో అన్ని అనుబంధ కళాశాలలలో ఉత్తమ అవుట్‌గోయింగ్ విద్యార్థిని– పన్నటి శ్రీజ, బి.టెక్. మెకానికల్ ఇంజినీరింగ్ (మెకాట్రానిక్స్) విభాగంలో అన్ని అనుబంధ కళాశాలలలో ఉత్తమ అవుట్‌గోయింగ్ విద్యార్థి గొట్టిపర్తి అభినయ్, బి.టెక్. మెటలర్జికల్ %డ% మెటీరియల్స్ ఇంజినీరింగ్ విభాగంలో అన్ని అనుబంధ కళాశాలలలో ఉత్తమ అవుట్‌గోయింగ్ విద్యార్థిని మెడగం నిఖితా రెడ్డి, బి.టెక్. కంప్యూటర్ సైన్స్ %డ% బిజినెస్ సిస్టమ్స్ విభాగంలో అన్ని అనుబంధ కళాశాలలలో ఉత్తమ అవుట్‌గోయింగ్ విద్యార్థిని కె సాయి భారతి, బి.టెక్. కంప్యూటర్ సైన్స్ %డ% ఇంజినీరింగ్ (డేటా సైన్స్) విభాగంలో అన్ని అనుబంధ కళాశాలలలో ఉత్తమ అవుట్‌గోయింగ్ విద్యార్థిని పి ఆయేషా ఖానంలు పథకాలను అందుకున్నారు. ఈ సందర్భంగా, మనేజ్మెంట్, ప్రిన్సిపాల్, వైస్– ప్రిన్సిపాల్, కళాశాల సిబ్బంది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

### ఇందిరమ్మ ఇల్లు నిజమైన నిరుపేదల కుటుంబాలను ఎంపిక చేయాలి


**చౌటుప్పల్ , జూన్ 03( సూర్య ప్రతినిధి)** సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటనలో నిజమైన నిరుపేదల కుటుంబాలను ఎంపిక చేయాలని మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లుల విషయంలో అధికారులు , గ్రామపంచాయతీ కార్యదర్శులు పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ చేసి నిజమైన అర్హులను ఎంపిక చేయాలని ఎంతో మంది నిరుపేదలు ఇల్లు లేక పూరి గుడిసెల్లో , కిరాయిల్లో ఉంటున్నారు కావున ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లులు విషయంలో నిజమైన నిరుపేదల కుటుంబాలను ఎంపిక చేయాలని పత్రిక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.



# మై డియర్ శేఖర్..
# నీలాంటి అభిమాని ఉండడం ఆనందకరం

మెగాస్టార్ చిరంజీకి సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల వీరాభిమాని. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని సినిమాల్లోకి వచ్చాడట. ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చిరంజీవిని కలిసి.. ఆయన ఈ విషయాన్ని చెప్పారు. తాజాగా మెగాస్టార్ చిరంజీవి కూడా ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ.. శేఖర్ కమ్ములపై ప్రశంసలు కురిపించారు. 'మై డియర్ శేఖర్, మీలాంటి ఒక అభిమాని ఉండటం నాకూ అంతే ఆనందకరం. మీ ప్రస్థానానికి స్ఫూర్తి నిచ్చానని తెలిసి మరింత సంతోషించాను. మీ 25 ఏళ్ల జర్నీలో ఆ విధంగా నేనూ ఒక భాగమైనందుకు గర్వంగా ఉంది. సున్నితమైన వినోదంతో పాటు, ఒక సోషల్ కామెంట్ ని జత చేసి ఆలోచనాత్మకంగా తీసే మీ సినిమాలంటే నాకు ఎంతో ఇష్టం. ఫిలిం మేకింగ్ లో మీ కంటూ ఒక ప్రత్యేక శైలిని క్రియేట్ చేసుకున్న మీరు ఇలాగే మరో 25 ఏళ్ళు, మరెన్నో జనరంజకమైన సినిమాలు 'వ్రాస్తూ', తీస్తూ, మరెన్నో ఉన్నత శిఖరాల్ని అధిరోహించాలని ఆకాంక్షిస్తూ, ఆశీర్వదిస్తున్నాను' అని చిరంజీవి ట్వీట్ చేశాడు. 'డాలర్ డ్రీమ్స్' సినిమాతో దర్శకుడిగా మారిన శేఖర్ కమ్ములు.. ఆనంద్ మూవీతో సూపర్ హిట్ని తన ఖాతాలో వేసుకున్నాడు. గోదావరి, లీడర్, ఫిదా, లవ్ స్టోరీ లాంటి సినిమాలతో టాలీవుడ్లో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నాడు. ఆయన దర్శకత్వం వహించిన తొలి పాన్ ఇండియా మూవీ కుబేర ఈ నెల 20న రిలీజ్ కాబోతుంది. ధనుష్ హీరోగా నటించిన ఈ చిత్రంలో నాగార్జున, రష్మిక కీలక పాత్రలు పోషించారు.





# ఏంటి హరిహర వీరమల్లు మళ్లీ వాయిదా?

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో రూపొందిన ప్రతిష్టాత్మక చిత్రం హరిహర వీరమల్లు. ఈ సినిమా ఇప్పటికే అనేక సార్లు వాయిదా పడి ఎట్టకేలకి జూన్ 12న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. రిలీజ్ దగ్గర పడుతుండడంతో మేకర్స్ తిరుపతిలోని ఎస్వీయూ తారకరామ క్రీడా మైదానంలో ఈ నెల 8న గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించనున్నారని, దీనికోసం పవన్ కళ్యాణ్ 7వ తేదీన తిరుపతి చేరుకోనున్నారని వార్తలు వచ్చాయి. మూవీ ఈవెంట్కి రజనీకాంత్ గెస్ట్గా రానున్నట్టు కూడా ప్రచారం నడిచింది. కాని ఉన్నట్టుండి ఇప్పుడు ఈ సినిమా మళ్లీ వాయిదా పడినట్టు ప్రచారం నడుస్తుంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు, కొన్ని వీఎఫ్ఎక్స్ వర్కులు పూర్తి కానందున ఈ సినిమాను వాయిదా వేయాలని నిర్మాతలు అనుకుంటున్నట్టు వార్తలు వస్తున్నాయి. వాస్తవ కథతో హరి హర వీరమల్లు సినిమాను భారీ బడ్జెట్తో తెరకెక్కించారు. స్టోరీ డిమాండ్ చేయడం వల్ల ఎక్కువగా గ్రాఫిక్స్, వీఎఫ్ఎక్స్ వర్క్ అవసరం ఏర్పడింది. ఈ సినిమాకి సంబంధించి ఇరాన్, పలు ఇతర దేశాల్లో టెక్నికల్ వర్క్ జరుగుతున్నది. అయితే ఇంకా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి కాలేదు కాబట్టి హడావిడిగా చివరి నిమిషంలో సినిమాని విడుదల చేయడం ఎందుకనే ఉద్దేశంతో మూవీ రిలీజ్ మరో సారి వాయిదా వేయాలని అనుకుంటున్నారట. బయ్యర్స్ కూడా ఇంకా దొరకలేదనే టాక్ నడుస్తుంది. వర్క్ పూర్తి కాని నేపథ్యంలోనే మూవీ ట్రైలర్ కూడా ఇంకా విడుదల చేయలేదని అంటున్నారు. ఇన్నిసార్లు మూవీ వాయిదా పడడంతో అభిమానులు ఆశలు, ఉత్సాహంపై నీళ్లు జల్లినట్టు అయింది. 17వ శతాబ్దం నాటి మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో సాగే ఈ చారిత్రక యాక్షన్ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి, ఎ.ఎం. జ్యోతి కృష్ణ దర్శకత్వం వహించారు. పురాణ బందిపోటు వీరుడి కథగా ఈ చిత్రాన్ని రూపొందిస్తుండగా, ఇందులో పవన్ సరసన నిధి అగర్వాల్ నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు బాబీ డియోల్, నర్గీస్ ఫక్రి, నోరా ఫతేహి వంటి ప్రముఖ తారలు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

# నభా నటేశ్ అందాల షో..



# చౌదరి గారి అబ్బాయితో నాయుడు గారి అమ్మాయిగా అమర్ దీప్, సుప్రీత..



ఎమ్3 మీడియా పతాకంపై మహా మూవీస్ సౌజన్యంతో బిగ్ బాస్ ఫేమ్ అమరదీప్ చౌదరి, నటి సురేఖ వాణీ కూతురు సుప్రీతా నాయుడు హీరో హీరోయిన్ గా మాల్యాద్రి రెడ్డి దర్శకత్వంలో మహేంద్ర నాథ్ కూండ్ల ఓ ఇంట్రెస్టింగ్ సినిమా తెరకెక్కుతుంది.. ఈ సినిమాకు "చౌదరి గారి అబ్బాయితో నాయుడు గారి అమ్మాయి" అనే ఆసక్తికర టైటిల్ ను ఖరారు చేశారు. తాజాగా ఈ మూవీ టైటిల్ గ్లింప్స్ ను పాత్రికేయుల సమక్షంలో విడుదల చేశారు చిత్ర యూనిట్. ఈ సందర్భంగా చిత్ర విశేషాలు తెలియజేస్తూ.. హీరోయిన్ సుప్రీతా నాయుడు మాట్లాడుతూ "సినిమా స్టార్టింగ్ టైం లో నాకు భయం వేసింది కానీ ఇప్పుడు కాన్ఫిడెంట్ వచ్చింది. మా డైరెక్టర్ కి థాంక్స్ మా హీరో అమరదీప్ కి థాంక్స్, షూటింగ్ టైం లో చాలా సపోర్ట్ చేశారు. మా నిర్మాత నన్ను తన ఇంటి అమ్మాయిలా చూసుకున్నారు. ఈరోజు టైటిల్ గ్లింప్స్ రిలీజ్ చేసాము. విజువల్స్ చాలా బాగున్నాయి" అని తెలిపారు హీరో అమరదీప్ చౌదరి మాట్లాడుతూ "టైటిల్ చాలా బాగుంది, నా మొదటి సినిమా కి ఇంత మంచి టైటిల్ లో వస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. నా జర్నీ లో మహేంద్ర గారు లాంటి మంచి ప్రొడ్యూసర్ ని నేను ఎక్కడ చూడలేదు. సినిమా ని నమ్మితే ఎంత ఆయన ఖర్చు పెడతారు. బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చాక సినిమా ఎందుకు లేట్ అవుతుంది అని అడుగుతున్నారు, చక్కగా ప్లాన్ చేసుకుని మంచి సినిమా తో రావాలని అనుకున్నాను, అని కుదరడానికి ఇంత సమయం పట్టింది. "చౌదరి గారి అబ్బాయి తో నాయుడు గారి అమ్మాయి" మంచి సినిమా. మంచి ప్లానింగ్ తో ఈ సినిమా చేసాము. బాగా వచ్చింది. తెలుగు ప్రేక్షకులందరికీ నచ్చుతుంది" అని తెలిపారు. అలాగే నటి సురేఖ వాణి మాట్లాడుతూ "టైటిల్ చాలా బాగుంది. మంచి మంచి కామెంట్స్ వచ్చాయి. సినిమా చాలా బాగా రావాలి సూపర్ హిట్ కావాలి" అని కోరుకున్నారు.



# మంచు మనోజ్ వద్దన్నాడు..
# అదే కథతో రామ్ చరణ్ సూపర్ హిట్

సుమారు ఎనిమిదేళ్ల తర్వాత సిల్వర్ స్క్రీన్ పై కనిపించాడు రాక్ స్టార్ మంచు మనోజ్. విజయ్ కనకమేడల దర్శకత్వంలో అతను నటించిన తాజా చిత్రం భైరవం. మనోజ్ తో పాటు బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్ ఈ సినిమాలో హీరోలుగా కనిపించారు. మే 30న విడుదలైన ఈ సినిమా సూపర్ హిట్ టాక్ తో దూసుకెళుతోంది. ఇందులో మంచు మనోజ్ పోషించిన గజపతి పాత్రకు కూడా ఆడియెన్స్ నుంచి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. చాలా రోజుల తర్వాత మంచు మనోజ్ సిల్వర్ స్క్రీన్ పై కనిపించాడని, గజపతిగా మంచు వారబ్బాయి అదరగొట్టాడని, అతని స్క్రీన్ ప్రజెన్స్ సూపర్బ్ గా ఉందని ప్రశంసలు వస్తున్నాయి. భైరవంతో మంచు మనోజ్ సాలిడ్ కమ్ బ్యాక్ ఇచ్చాడని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. కాగా భైరవం సినిమా ప్రమోషన్లలో భాగంగా పలు ఇంటర్వ్యూలకు హాజరయ్యాడు మనోజ్. ఈ సందర్భంగా తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ఇదే క్రమంలో తన సినిమా కెరీర్ లో ఇప్పటివరకూ వదులుకున్న బ్లాక్ బస్టర్ సినిమాల గురించి వెల్లడించాడు. "రచ్చ సినిమా ముందుగా నా వద్దకు వచ్చింది. కానీ డేట్స్ సర్దుబాటు చేయలేక వద్దన్నాను. అయితే ఆ తర్వాత నా ఫ్రెండ్ రామ్ చరణ్ ఆ సినిమా చేసినందుకు చాలా హ్యాపీ. అది చాలా పెద్ద హిట్టయింది. అలానే 'ఆటోనగర్ సూర్య' సినిమా వదులుకున్నా. అది నాగచైతన్య దగ్గరకు వెళ్ళింది. 'అర్జున్ రెడ్డి' మూవీ కూడా ముందు నాకే వచ్చింది. 'పోటుగాడు' టైంలో కొన్ని రోజులు ట్రావెల్ కూడా చేసాం. కానీ కొన్ని కారణాల వల్ల వదులుకోవాల్సి వచ్చింది. మంచి దర్శకులతో వర్క్ చేసే ఛాన్స్ మిస్ చేసుకున్నా. ఒకటి పోతే ఇంకొకటి వస్తుందని నేను నమ్ముతున్నా. త్వరలో అలాంటి ఆఫర్స్ ఏమైనా వస్తాయేమో చూడాలి' అని మంచు మనోజ్ చెప్పుకొచ్చారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.